
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 01, జనవరి 2026    16 పేజీలు


# హ్యాపీ న్యూఇయర్

- నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు
- 2025 కు వీడ్కోలు
- నేడు న్యూ ఇయర్ వేడుకల నిర్వహణ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

2 లో..



# జ్ఞాపకాలు మిగిల్చిన 2025

2 లో..

- మోదం, ఖేదం పంచిన సంఘటనలెన్నో
- ఆంగ్ల సంవత్సరంలో ఎన్నో తీపి, చేదు జ్ఞాపకాలు
- 2025 లో జరిగిన ప్రధాన సంఘటనలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

కాలం గడుస్తూనే ఉంటుంది. ఎవరికోసం సమయం ఆగదు. కాలచక్రంలో వేల సంవత్సరాలు గడుస్తుంటాయి. ఈ క్రమంలో ఎన్నో మంచి చెడులు జరుగుతుంటాయి. వాటన్నిటిని గుర్తు చేసుకుంటారు. పలానా సంవత్సరంలో మంచి, చెడు జరిగిన విషయాలను చర్చించుకుంటారు. కాలం ఎంతో విలువైనది అంటారు. సమయాన్ని సద్వినియోగము చేసుకున్నప్పుడే అనుకున్న విజయాలను సాధించవచ్చు అంటారు. చూస్తుండగానే రోజులు, గంటలు, నిమిషాలు, సంవత్సరాలు గడుస్తుంటాయి. ఒకసారి వెనకకు తిరిగి చూస్తే చివరికి కాలం గురించి చర్చించుకోవడమే సరిపోతుంది. ఈ కాలచక్రంలో 2025 సంవత్సరం ముగిసింది. నేడు 2026 సంవత్సరానికి అంతా స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. 2025 లో ఎన్నో సంఘటనలు, మార్పులు చేర్పులు, మరెన్నో సంఘటనలు జరిగాయి. కొన్ని తీపి జ్ఞాపకాలుగా మిగలగా మరికొన్ని చేదు గుర్తులుగా ఉండిపోయాయి. 2025లో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎన్నో సంఘటనలు, మార్పులు చేర్పులు చోటు చేసుకున్నాయి. జరిగిన సంఘటనల్లో కొన్ని ఇలా ఉన్నాయి. 2025 జనవరి 5న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బీబీనగర్ లోని బీసీ బాలికల గురుకుల, ఎస్సీ బాలికల హాస్టల్ను సందర్శించారు. ఫిబ్రవరి 16న చివ్వెంల మండలం దురాజ్పల్లిలోని లింగమంతుల స్వామి జాతర ఘనంగా ప్రారంభించారు. అదే నెల 20న జాతర ముగిసింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహించగా పలు రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి లింగమంతుల స్వామిని దర్శించుకున్నారు. 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ ఇన్లెట్ లో సొరంగం లోపల పైకప్పు కూలి ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. 23న తెలంగాణలో అతి ముఖ్యమైన పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీసింహస్వామి ఆలయ స్వర్ణ విమాన గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

# అటకేక్కిన టీ.ఫైబర్

2 లో..

- లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం
- నిరుపయోగంగా మారిన ఇంటర్నెట్ పరికరాలు
- ప్రారంభంలో అంతులేని జాప్యం
- ఆశలన్నీ కొత్త పాలకవర్గాలపైనే
- 8 ఏళ్లు గడుస్తున్న పల్లె ప్రజలకు అందని టి ఫైబర్ ఇంటర్నెట్ సేవలు
- పల్లెలకు అందని డిజిటల్ కళ

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాలకు చౌకగా, వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'టీ-ఫైబర్'ప్రాజెక్టు అనేక గ్రామాల్లో అటకెక్కిపోయింది.



# బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలు

16లో...

అడ్డగూడూరు, డిసెంబర్ 31 ప్రభాత వార్త:



# ఆపరేషన్ చబుత్రతో జిల్లాలో కట్టడి



8లో...

- రెండు రోజుల్లో 300 మందికి పైగా కౌన్సిలింగ్ - 337 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
- నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి డిసెంబర్ 31

# అటకెక్కిన 'టీ-ఫైబర్'

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతాలకు చౌకగా, వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'టీ-ఫైబర్'ప్రాజెక్టు అనేక గ్రామాల్లో అటకెక్కిపోయింది. కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించినప్పటికీ, పల్లె ప్రజలకు ఇప్పటికీ ఈ సేవలు అందని పరిస్థితి నెలకొంది.ప్రారంభంలోనే అంతులేని జాప్యం..ప్రాజెక్టు ప్రారంభ సమయంలోనే పనుల అప్పగింత, టెండర్లు, సాంకేతిక కారణాలు అంటూ నెలల తరబడి జాప్యం జరిగింది. కొన్నిచోట్ల ఫైబర్ కేబుళ్లు వేసినా, కనెక్షన్లు ఇవ్వలేదు. మరికొన్ని గ్రామాల్లో పరికరాలు తీసుకొచ్చి నిల్వచేసివదిలేశారు.నిరుపయోగంగా మారిన ఇంటర్నెట్ పరికరాలుగ్రామపంచాయతీల కార్యాలయాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన రౌటర్లు, స్విచ్‌లు, మోడెములు ఇప్పటికీ మూలుగుతున్నాయి. విద్యుత్ సరఫరా, నిర్వహణ లేకపోవడంతో అనేక పరికరాలు పనికిరాకుండా మారాయి. లక్షల రూపాయల విలువైన సామగ్రి నిరుపయోగంగా మారడంప్రజాధనదుర్వినియోగానికి నిదర్శనంగా నిలుస్తోంది.8 ఏళ్లు గడిచినా అందని సేవలుప్రాజెక్టు ప్రకటించి దాదాపు 8 సంవత్సరాలు గడుస్తున్నా, అనేక గ్రామాల్లో ఒక్క ఇంటికీ టి-ఫైబర్ కనెక్షన్ అందలేదు. విద్యార్థులు ఆన్‌లైన్ విద్యకు, రైతులు డిజిటల్ సేవలకు, యువత ఉపాధి అవకాశాలకు దూరమవుతున్నారు.గ్రామీణ అభివృద్ధికి అడ్డంకి...డిజిటల్ ఇండియా లక్ష్యాల మాటలు వినిపిస్తున్నా, పల్లెల్లో మాత్రం వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉంది.ఆన్‌లైన్ సేవలు అందని పరిస్థితిఈఆఫీస్, ఈ-హెల్త్, ఈ-ఎడ్యుకేషన్ లక్ష్యాలకు విఘాతంగ్రామీణ యువతకు ఐటీ అవకాశాల కోతపాలకవర్గాల నిరక్ష్యమ్లే కారణమా?ప్రభుత్వాలు మారినా, అధికారుల బదిలీలు జరిగినా టి-ఫైబర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదు. పర్యవేక్షణ లోపం, బాధ్యతారాహిత్యం, సమన్వయాభావమే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వాస్తవంగా టీ ఫైబర్ ఇంటర్నెట్ సేవలను గ్రామీణ ప్రాంతాల్లోని పల్లె ప్రజానీకానికి అందించాలనే లక్ష్యంతో 2017 లో అప్పటి ప్రభుత్వం ఈ పథకానికి రూపకల్పన చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 17 82 గ్రామ పంచాయతీలు ఉండగా ఇందులో అత్యధిక గ్రామపంచాయతీలో ఫైబర్ నెట్వర్క్ కు సంబంధించిన పరికరాలను అమర్చి సంబంధిత నిర్వాహకులు చేతులు దులుపుకున్నారే తప్ప వాటి సేవలను ప్రజలకు అందించడంలో నిరక్ష్యం చూపుతున్నారన్న విమర్శలు సర్వత్ర మిలువెత్తుతున్నాయి.కొత్త పాలకవర్గాలపైనే ఆశలు..ఇప్పటికైనా కొత్త పాలకవర్గాలు స్పందించి,నిలిచిపోయిన పనులు పూర్తిచేయాలనినిరుపయోగ పరికరాలపై ఆడిట్ నిర్వహించాలనిబాధ్యులపై చర్యలు తీసుకోవాలనిగ్రామీణ ప్రజలకు హామీ ఇచ్చిన ఇంటర్నెట్ సేవలు అందించాలనిపల్లె ప్రజలు కోరుతున్నారు.ప్రశ్నగా నిలిచిన 'టీ-ఫైబర్'ప్రజల జీవితాల్లో డిజిటల్ వెలుగులు నింపాల్సిన టి-ఫైబర్ ప్రాజెక్టు, నిరక్ష్యానికి నిదర్శనంగా మారింది.ఇది అభివృద్ధి ప్రణాళికల వైఫల్యమా? లేక అమలు లోపమా?అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది.

# జ్ఞాపకాలు మిగిల్చిన 2025

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

కాలం గడుస్తూనే ఉంటుంది. ఎవరికోసం సమయం ఆగదు. కాలచక్రంలో వేల సంవత్సరాలు గడుస్తుంటాయి. ఈ క్రమంలో ఎన్నో మంచి చెడులు జరుగుతుంటాయి. వాటన్నిటిని గుర్తు చేసుకుంటారు. పలానా సంవత్సరంలో మంచి, చెడు జరిగిన విషయాలను చర్చించుకుంటారు. కాలం ఎంతో విలువైనది అంటారు. సమయాన్ని సద్వినియోగము చేసుకున్నప్పుడే అనుకున్న విజయాలను సాధించవచ్చు అంటారు. చూస్తుండగానే రోజులు, గంటలు, నిమిషాలు, సంవత్సరాలు గడుస్తుంటాయి. ఒకసారి వెనకకు తిరిగి చూస్తే చివరికి కాలం గురించి చర్చించుకోవడమే సరిపోతుంది. ఈ కాలచక్రంలో 2025 సంవత్సరం ముగిసింది. నేడు 2026 సంవత్సరానికి అంతా స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. 2025 లో ఎన్నో సంఘటనలు, మార్పులు చేర్పులు, మరెన్నో సంఘటనలు జరిగాయి. కొన్ని తీపి జ్ఞాపకాలుగా మిగలగా మరికొన్ని చేదు గుర్తులుగా ఉండిపోయాయి. 2025లో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎన్నో సంఘటనలు, మార్పులు చేర్పులు చోటు చేసుకున్నాయి. జరిగిన సంఘటనల్లో కొన్ని ఇలా ఉన్నాయి. 2025 జనవరి 5న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బీబీనగర్ లోని బీసీ బాలికల గురుకుల, ఎస్సీ బాలికల హాస్టల్ను సందర్శించారు. ఫిబ్రవరి 16న చివ్వెంల మండలం దురాజ్పల్లిలోని లింగమంతుల స్వామి జాతర ఘనంగా ప్రారంభించారు. అదే నెల 20న జాతర ముగిసింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహించగా పలు రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి లింగమంతుల స్వామిని దర్శించుకున్నారు. 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ ఇన్లెట్ లో సొరంగం లోపల పైకప్పు కూలి ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. 23న తెలంగాణలో అతి ముఖ్యమైన పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయ స్వర్ణ విమాన గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 27న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగగా పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. మార్చి 30న హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకానికి మంచి ఆదరణ లభించింది. ఎంతోమందికి ఈ పథకంతో ప్రయోజనం కలిగింది. ఏప్రిల్ 2న భూదాన్ పోచంపల్లి మండలము దేశ్ముఖి గ్రామ పరిధిలో చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు బీటెక్ విద్యార్థులు నీట మునిగి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఏప్రిల్ 21న నకరికల్లు టెన్త్ పరీక్షా కేంద్రంలో తెలుగు ప్రశ్నా పత్రము లీక్ అయింది. 29న మోట కొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించి ముగ్గురు మృతి చెందగా ఆరుగురు గాయపడ్డారు. మే 12న మిస్ వరల్డ్ పోటీలో పాల్గొనేందుకు వచ్చిన సుందరీమణులు నాగార్జునసాగర్ ను సందర్శించారు. అదే నెల 15న భూదాన పోచంపల్లి లోని చేనేత వస్త్ర తయారీని, యాదగిరిగుట్ట లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. జూన్ 6న తుర్కపల్లి మండలం తిరుమలపూర్ లో జరిగిన ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. 9న సూర్యాపేట ఆర్టీసీ డిపో ఆవరణలో ఎలక్ట్రిక్ బస్సులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఎలక్ట్రికల్ బస్సులు విజయవంతంగా నడుస్తుండడంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలిగాయి. జూన్ 12న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ భూదాన్ పోచంపల్లి సందర్శించి చేనేత వస్త్రాల తయారీని పరిశీలించారు. జులై 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో జరిగిన కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎంతోకాలంగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి ఎంతో ప్రయోజనం కలిగింది. ఆగస్టు 1న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో రెండు యూనిట్లు విద్యుత్ ఉత్పత్తిని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రారంభించారు. ఇది ఆ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడింది. సెప్టెంబర్ 5 న సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు మారం పవిత్ర రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ అవార్డు అందుకున్నారు. జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.

అక్టోబర్ 1న మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. 12న తుంగతుర్తిలో నిర్వహించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పాల్గొన్నారు. 30న భూదాన్ పోచంపల్లి మండలం పిలాయిపల్లిలో సప్త వర్ని గోశాలను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. అక్కడ పరిస్థితిని తెలుసుకున్నారు. నవంబర్ 26న పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబర్ 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా డిసెంబర్ 10న నూతనకల్ మండలం లింగంపల్లిలో టిఆర్ఎస్ పార్టీ నాయకుడి హత్య కలకలం రేపింది. డిసెంబర్ 11, 14, 17 తేదీలలో మూడు విడతలుగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగాయి. మెజార్టీ సర్పంచుల స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1782 గ్రామపంచాయతీలలో ఎక్కువ శాతం సర్పంచుల స్థానాలను కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంది. డిసెంబర్ 22న అన్ని గ్రామాలలో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. ఇందిరమ్మ గృహాల పథకం మొదటి దశలో 37,336 మందికి మంజూరు పత్రాలు అందజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1.37 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు అందాయి. ఈ సంవత్సరం ఏప్రిల్ లో ప్రారంభించిన భూభారతి పథకానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 11 వేల మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. వందల కోట్లతో ఎత్తిపోతల పథకాల పనులు చేపట్టారు. వాన కాలంలో అకాల వర్షాలు, మొంథా తుఫాను వరి పత్తి రైతులను తీవ్రంగా నష్టపరిచింది. 7.62 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా దిగుబడి తగ్గింది. 12.95 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా దిగుబడి తగ్గి రైతులు నష్టపోయారు. ఈ సంవత్సరం ఉమ్మడి నల్గొండ జిల్లాలో 590 సైబర్ నేరాలు జరిగాయి. అవినీతికి పాల్పడ్డ 17 మంది అధికారులు ఏసీబీకి చిక్కి కేసుల పాలయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 15 మంది గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళా నిర్వహించి వందలాది కంపెనీల ద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసింది. సూర్యాపేట జిల్లాలో 4వేల గృహాలు నిర్మాణంలో ఉన్నాయి. రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తం కుమార్ రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి నిధులు మంజూరు చేయించారు. ఎత్తిపోతల పథకాలతో పాటు వ్యవసాయ ఉద్యాన కళాశాలలు నవోదయ రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయించారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 6 పనులకు ఈ సంవత్సరం మోక్షం కలిగింది. ప్రత్యేక అభివృద్ధి నిధి కింద రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వము ఒక్కొక్క నియోజకవర్గానికి 5 కోట్లు మంజూరు చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలకు నిధులు మంజూరయ్యాయి. నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. పాలేరు జలాలను ఎత్తిపోసి ఎస్సారెస్పీ 24 కెనాల్, 36 కెనాల్సుతో ఎస్సారెస్పీ ఆయకట్టును స్థిరీకరించాలని ప్రభుత్వము నిర్ణయించి 244 కోట్లు ఈ సంవత్సరము విడుదల చేసింది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. కోదాడ నియోజకవర్గంలోని రెడ్ల కుంట శాంతినగర్ లిఫ్టులకు 50 కోట్లు ప్రభుత్వము మంజూరు చేసింది. హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో ఎత్తిపోతల పనులకు సుమారు 250 కోట్లు విడుదలయ్యాయి. అంతేకాకుండా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు నిధులు మంజూరు చేశారు. కోదాడ పట్టణంలో ఉన్న 30 పడకల ఆసుపత్రిని 26 కోట్లతో వంద పడకల ఆసుపత్రిగా స్థాయి పెంచారు. 3.5 కోట్లతో సిటీ స్కానింగ్ మిషన్ కూడా ఏర్పాటు చేశారు. కోటి రూపాయలతో ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ మూడు కోట్లతో సిటీ స్కాన్ సెంటర్ ను ప్రారంభించారు. మరెన్నో అభివృద్ధి పనులను ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చేపట్టి పూర్తి చేశారు. కొన్ని ప్రగతిలో ఉన్నాయి. అభివృద్ధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా దూసుకుపోతుంది. ఒక రంగానికే అభివృద్ధి పరిమితం కాకుండా వివిధ రంగాలకు విస్తరించారు. ఇదే అభివృద్ధి కొత్త సంవత్సరంలో కూడా కొనసాగించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాను అగ్రభాగాన నిలిపేందుకు కృషి కృషి చేసేందుకు ప్రజాప్రతినిధులు, మంత్రులు కృషి కృషి చేసేలా అడుగులు వేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో కూడా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు

# నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు

## 2025 కు వీడ్కోలు

## నేడు న్యూ ఇయర్ వేడుకల నిర్వహణ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

నూతన సంవత్సరం 2026 కు ప్రజలు స్వాగతం పలికారు. 2025 డిసెంబర్ 31 అర్ధరాత్రి ప్రజలు పాత సంవత్సరానికి గుడ్ బై చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. బాణాసంచా కాల్చారు. సంబరాలు చేసుకున్నారు. న్యూ ఇయర్ డేను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. నూతన సంవత్సర వేడుకల సంస్కృతికి కొలమానం వార్షిక క్యాలెండర్లు. క్రీస్తుపూర్వం 45వ సంవత్సరంలో జూలియస్ సీజర్ జూలియన్ క్యాలెండర్ను ప్రవేశపెట్టారు. ఈ క్యాలెండర్ సూర్యుని చుట్టూ భూమి తిరగడానికి పట్టే సమయం ఆధారంగా రూపొందించారు. క్యాలెండర్ ను ప్రవేశపెట్టినపుడు సంవత్సరాన్ని మొదలుపెట్టే రోజును సీజర్ ఎంచుకోవాల్సి వచ్చింది. రోమన్లకు జనవరి నెల ప్రముఖమైనది. దేవత జనస్ పేరిట ఏర్పడిన నెల జనవరి. రోమన్లు ఆరాధించే జనస్ కు రెండు తలలు ఉంటాయి. ప్రారంబాల దేవతని కూడా అంటారు. ఈ నేపథ్యంలోనే రోమన్లు జనవరి నెలలో ఎంచుకున్నారు. ఐదవ శతాబ్దంలో రోమన్ల సామ్రాజ్యం పతనమై క్రైస్తవ అధికారం వచ్చింది. క్రైస్తవ దేశాలు ఎక్కువ శాతం మార్చి 25న కొత్త సంవత్సరము జరుపుకోవాలని అనుకున్నారు. కానీ పోప్ 13వ గ్రేగోరి 16వ శతాబ్దంలో గ్రెగోరియన్ క్యాలెండర్ను ప్రవేశపెట్టారు. 1752లో దేశ పార్లమెంటు ఒక చట్టం తెచ్చింది. ఐరోపాతో పాటుగా ఇంగ్లాండ్ కూడా కొత్త సంవత్సరాన్ని జనవరి ఒకటవ తేదీన జరుపుకునేటట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఎన్నో దేశాలు గ్రెగోరియన్ క్యాలెండర్ను ఉపయోగిస్తున్నారు. అందుకే ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ రాత్రి సంబరాలు ప్రారంభించి జనవరి ఒకటికి స్వాగతం పలుకుతారు. నేడు నూతన సంవత్సర వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వము ఆప్షనల్ హాలిడే మాత్రమే ప్రకటించింది. పబ్లిక్ హాలిడే ఇవ్వలేదు. ఈ నేపద్యంలో విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తాయి. ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో నేడు కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకల సంబరాలను జరుపుకొనున్నారు. పలు రకాల కార్యక్రమాలను నిర్వహించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు నూతన సంవత్సర ప్రాధాన్యతను తెలియజేయనున్నారు. తెలుగు సంవత్సరాది ఉగాదితో ప్రారంభం కాగా ఆంగ్ల సంవత్సరము జనవరి 1వ తేదీన ప్రారంభమవుతుంది. ఇది ఇలా ఉండగా నూతన సంవత్సర వేడుకల్లో హద్దు మీరితే చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ సిద్ధమైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూస్తున్నారు. బుధవారం రాత్రి పకడ్బందీ చర్యలకు ప్రణాళికల రూపొందించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నిచోట్ల సాయంత్రం 6 గంటల నుంచి తనిఖీలు ప్రారంభించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగకుండా పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రజలు భయాందోళనకు గురయ్యే విధంగా బాణాసంచా కాల్చటము డీజేలు ఏర్పాటు చేయటము నిషేధించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే యజమానులపై కేసులు నమోదు చేస్తున్నారు. రహదారులపై కేక్ కట్ చేయకుండా చర్యలు తీసుకున్నారు. ఆంక్షలు అతిక్రమించకుండా చర్యలు చేపట్టారు. గాలిపటాలు ఎగరేసేందుకు చైనా మాంజా ఉపయోగించవద్దని పోలీసు అధికారులు సూచించారు. ఫ్యాన్సీ షాపులు గాలిపటాల విక్రయ కేంద్రాలపై పోలీసులు నిగా ఉంచారు. 2025 సంవత్సరానికి గుడ్ బై చెబుతూ కొత్త సంవత్సరానికి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నేడు సంబరాలను ఘనంగా జరుపుకొనున్నారు.

# పోలీసు అధికారులకు పదవీ విరమణ సన్మానం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఇద్దరు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పోలీసు కంట్రోల్ రూమ్ ఎస్సై శ్రీనివాస్, ఏ.ఆర్. విభాగం నుండి ఎస్సై రాంచందర్ లు బుధవారం పదవీ విరమణ పొందారు.ఈ కార్యక్రమానికి సీపీ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.సీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన ఇరువురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లు వెంకటరమణ , భీంరావు, రిజర్వు ఇన్స్పెక్టర్ (సంక్షేమం) మేడ కిరణ్ కుమార్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై సురేందర్ , ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాతృత్వానికి మచ్చ..

## డ్రైనేజీ కాల్వలో ఆర్నెల్ల మృత శిశువు ..

## ప్లాస్టిక్ కవర్లో చుట్టి డ్రైనేజీలో విసిరివేసిన వైనం

**మిర్యాలగూడ, డిసెంబర్ 31 ప్రభాతవార్త** మాతృత్వానికి మచ్చ తెచ్చే సంఘటనలు మానవత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. రెండు నెలల క్రితం మిర్యాలగూడ సబ్ జైలురోడ్డులో డ్రైనేజీ కాల్వలో వేసిన మృతశిశువుని కుక్కలు పీక్కుతింటున్న ఘటన మరువక ముందే..... బుధవారం పట్టణం లోని షాబు నగర్ కాలనీ లో మరో ఘటన వెలుగు చూసింది. ఆరునెలల వయసున్న గర్భస్త పిండాన్ని ప్లాస్టిక్ కవర్లో చుట్టి డ్రైనేజీలో విసిరివేసిన వైనం పట్టణ ప్రజలను కలచి వేసింది. బుధవారం ఉదయం షాబునగర్ కాలనీలో నాగయ్య అనే పారిశుధ్య కార్మికుడు డ్రైనేజీ కాల్వ పూడిక తీస్తున్నాడు. అతని చేతిలోని పారకు ఒక ప్లాస్టిక్ కవర్ తగలగా బయటకు వేసాడు. ఆ కవర్లో శిశువు మృతదేహాన్ని గుర్తించి స్థానికులకు సమాచారం ఇచ్చాడు. ఆడపిల్ల అన్న కారణమో లేక అవాంచిత గర్భమో దాల్చిన గుర్తు తెలియని మహిళ నెలలు కూడా నిండని శిశువుని ప్లాస్టిక్ కవర్లో చుట్టి కాల్వలో పడేసి అమ్మ తనానికి మచ్చ మిగిల్చారు. మిర్యాలగూడలో వరుసగా అమానవీయ చర్యలు వెలుగులోకి రావడంపట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భ్రూణ హత్యలు గర్భ విచ్చిత్తి ని అదుపు చేయడం లో పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు మండిపడుతున్నరు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విషయం తెలిసిన మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, వన్ టౌన్ సీఐ నాగభూషణ రావుతో కలిసి షాబు నగర్ కాలనీకి వచ్చి వివరాలు సేకరించారు. సమీపంలో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించి శిశువుని వదిలి వెళ్లిన వారి పై సమగ్ర విచారణ చేపట్టాల్సిందిగా ఆదేశించారు.



.. మృత శిశువు ఘటన పై వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు : పట్టణంలోని షాబు నగర్ కాలనీలో డ్రైనేజీ కాల్వలో ప్లాస్టిక్ కవర్లో మృత శిశువు దొరికిన ఘటన పై మిర్యాలగూడ వన్ టౌన్ స్టేషన్లో కేసు నమోదు అయింది. ఈ మేరకు బంగారుగడ్డ పీ హెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జానకి రాములు మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్లాస్టిక్ కవర్లో మృతశిశువు ఉన్న విషయాన్ని షాబు నగర్ ఆశా వర్కర్ నాగలక్ష్మి తన ద్రుష్టి కి తీసుకు వచ్చిందని, సంఘటన స్థలికి వెళ్లి పరిశీలించగా నెలలు నిండని శిశువుగా గుర్తించా మన్నారు. ఎవరో గుర్తు తెలియని మహిళ అబార్షన్ పద్ధతిలో పిండాన్ని తొలగించినట్లు పోలీసులకు పిర్యాదు చేశాడు. పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి బాద్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ పిర్యాదు మేరకు సీఐ నాగభూషణ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నట్లు తెలిపారు.

# కనుల పండువగా శ్రీ ఉత్తర గిరి కరుణ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 31**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మాండ్ర కక్కిరేణి ఉత్తటూర్ పిల్లిగూడెం గ్రామాల శివార్లలలో నార్ల గుట్టపై నెలవై ఉన్న శ్రీశ్రీ ఉత్తరగిరి కరుణా లక్ష్మి నరసింహ స్వామివారి కళ్యాణం మంగళవారం ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహ చార్యులు, ఉత్తరపల్లి మణికంఠ చార్యుల ఆధ్వర్యంలో కనుల పండువగా జరిగింది. సిద్ధాంతి బేతోజు సత్యనారయణ శాస్త్రి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అభిషేకాలు, స్వామి వారి పాదాలు కడుకడం, నూతన పట్టు వస్త్రాలు, జిలుకర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, కళ్యాణ తంతుఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమం లో మాండ్ర సర్పంచ్ దొండ రమేష్, ఉత్తటూరు సర్పంచ్ కోళ్ళ రామక్రిష్ణ దంపతులు పాల్గొన్నారు. తాను సర్పంచ్ గా విజయం సాదిస్తే గుట్టకు నీళ్ళ వసతి కల్పిస్తాను అని హామీ ఇచ్చిన రమేష్ సర్పంచ్ గా గెలిచి స్వామి వారి కళ్యాణం పై కూర్చొని అనుకున్నాటుగా విజయం సాధించాను, స్వామి వారు మహిమగల దేవుడు అని కొనియాడాడు. ఈ కార్య క్రమం లో మల్లె బోయిన రమేష్, మత్స్యగిరి, బండ శ్రీకాంత్ రెడ్డి, సామ ప్రవీణ్ రెడ్డి,



అలుగుబెల్లి మధుసుధన్ రెడ్డి, బండ లక్ష్మరెడ్డి, నూకల సంతోష్, కోన్రెడ్డి సత్తిరెడ్డి, గుండె భిక్షం, మైనంపాటి భాస్కర్ రెడ్డి, కంచోజు సత్యనారాయణ, భజన బృందం ప్రజ్ఞాపురం లింగస్వామి, చేత రాశి సత్యయ్య, గుండె పూడి జానకిరామశర్మసరళ, మైసమ్మ, ప్రధాన అర్చకులు నాగార్జున, నవీన్ శర్మ, నిధానపల్లి గుట్ట అర్చకులు శశిధర శర్మ, జూవ్విగూడెం శ్రీ నరసింహ స్వామి అర్చకులు అందోజు నరసింహ చారి, వట్టి మర్తి వేణుగోపాల స్వామి అర్చకులు అక్కన పల్లిభిష్మాచారి, గాంధీ గుడి అర్చకులు చోల్లేటి పవణ్ కుమార్, బ్రహ్మాచారి, హరి, గుండె రవి, గుంటోజు నరసింహ చారి, మాండ్ర కక్కిరేణి ఉత్తటూర్ పిల్లిగూడెం తిరుమలగిరి చౌటబావి తుమ్మలగూడెం నార్కట్ పల్లి చిట్యాల వనిపాకల చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ ఆఫ్ కింగ్స్ సభ్యులు

**కట్టంగూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త,**

లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని, మొక్కల పెంపకం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న కట్టంగూర్ లయన్స్ క్లబ్ ఆఫ్ కింగ్స్ ని సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్వేత మాట్లాడుతూ పేద ప్రజలకు, ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు లయన్స్ క్లబ్ ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములుగౌడ్, బసవోజు వినోద్ కుమార్ , రాపోలు వెంకటేశ్వర్లు, కడవేరు మల్లికార్జున్, మంగదుడ్ల శ్రీనివాస్, గోషిక ఉమాపతి, నకిరేకంటి శంకర్, ఆకవరం బ్రహ్మాచారి, బొడ్డుపల్లి వెంకన్న, జిల్లా ఉపేందర్ తదితరులు ఉన్నారు.





# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడల్లో పాల్గొన్న చెరువు అన్నారం విద్యార్థులు

**కట్టంగూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త,**



కట్టంగూరు మండలంలోని చెరువు అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న తేలు అవంతిక, 8వ తరగతి చదువుతున్న అద్దంకి వర్షిత్ అను విద్యార్థులు ఇటీవల చెరువు అన్నారం హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన 69వ ఎస్.జి.ఎఫ్ అండర్ 14 బాలబాలికల ఉమ్మడి నల్లగొండ జిల్లా సెలక్షన్స్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 14 బాలబాలికల హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికై, ఈనెల 27 నుండి 29 వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన 69వ ఎస్.జి. ఎఫ్ ఐ అండర్ 14 బాలబాలికల హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందాల రమ, వ్యాయామ ఉపాధ్యాయు లు చింతకాయల పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రీడాకారులకు ప్రశంస పత్రాలను అందజేశారు. వీరి ఎంపిక పట్ల గ్రామ సర్పంచ్ చిలుముల సైదులు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ కోటిలింగం, లింగయ్య, గ్రామస్తులు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.





# చిన్నకాపర్తి పంచాయతీ ఎన్నికల సిబ్బందిపై సస్పెన్షన్ ఎత్తివేత

**చిట్యాల రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం బ్యాలెట్ పేపర్లు బయటికి వచ్చిన ఘటనకు సంబంధించి, ఎన్నికల విధుల్లో పాల్గొని సస్పెన్షన్ కు గురైన 12 మంది ఎన్నికల సిబ్బంది (ఉపాధ్యాయులు, అధికారులు) పై విధించిన సస్పెన్షన్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డీపీఓ వెంకయ్య బుధవారం సస్పెన్షన్ ను ఎత్తివేశారు. డిసెంబర్ 11న జరిగిన చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల అనంతరం మరుసటి రోజు (డిసెంబర్ 12) సాయంత్రం ఎన్నికలు నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయట డ్రైనేజీలో బ్యాలెట్ పేపర్లు కనిపించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. అప్పుడు ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడంతో పాటు, ఎన్నికల్లో పోటీ చేసిన పలువురు అభ్యర్థుల ఫిర్యాదుల మేరకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలతో స్టేజ్2 అధికారి, చిట్యాల ఎంపీడీవోతో పాటు వివిధ శాఖలకు చెందిన 10 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డిసెంబర్ 13న సస్పెండ్ చేశారు. అనంతరం బ్యాలెట్ పేపర్లు బయటకు వచ్చిన ఘటనపై నిర్వహించిన విచారణలో సంబంధిత సిబ్బంది ఇచ్చిన వివరణలను పరిశీలించిన జిల్లా అధికారులు సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సదరు ఉపాధ్యాయులు, అధికారులు డీపీఓ నుండి రద్దు ఉత్తర్వులు అందుకున్నారు.

# అంగన్వాడీ టీచర్లకు ఘన వీడ్కోలు

**చిట్యాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



ఇటీవల అంగన్వాడి టీచర్లుగా వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న సాగర్ల భాను శ్రీ, కోలను పుష్పవతి, శంసునిస్స బేగం లను స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గల ఐసీడీసీ ఎస్ ఆధ్వర్యంలో సిడిపిఓ లావణ్య కుమారి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసీ డిపిఓ వెంకటమ్మ, సూపర్వైజర్ సునీత, అంగన్వాడి టీచర్లు దాడి అరుణ, అపర్ణ, బుజ్జమ్మ, శోభారాణి, కృష్ణవేణి, లలిత, అంజమ్మ, మంగమ్మ, నాగమణి, నాగరాణి తదితరులు ఉన్నారు.

# క్రీడల్లో పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 31**

క్రీడల్లో విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ పేర్కొన్నారు. నార్కట్పల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ బాలురు జూనియర్ కళాశాల విద్యార్థులు తుర్కపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ లో పాల్గొని ప్రతిభ చూపారు. అండర్ 19 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు కబడ్డీలో ఎస్. వినయ్, వాలీబాల్ లో జి. మధు, హై జంప్ లో ఎస్ వినయ్ ప్రతిభ కనబరిచారు. విద్యార్థులందరికీ కూడా బుధవారం రోజు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు తమ ప్రతిభను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అసానబాద విద్యాసాగర్, ఏటీపీ వి శివశంకర్, డిప్యూటీ వార్డెన్ భార్గవి, పిడి వెంకటేష్, సంకబుడ్డి జనార్ధన్, బొలుగురి ముఖేష్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల విద్యార్థులను, గైడ్ టీచర్లను అభినందించిన కలెక్టర్



**నడిగూడెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ హుజూర్నగర్ పట్టణంలో డిసెంబర్ 30, 31 రెండు రోజులపాటు జరిగింది. నడిగూడెం గురుకుల పాఠశాల నుండి సైన్స్ విభాగంలో తయారుచేసిన ఎగ్జిబిట్ ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. గ్రీన్ ఎనర్జీ అనే అంశంపై ఎగ్జిబిట్ తయారు చేసి సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించారు. భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు ఎస్. రజిని, భగీరధి తమ పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ ఎగ్జిబిట్ ను తయారు చేశారు. సైన్స్ ఫెయిర్ లో ఏర్పాటు చేసిన అనంతరము విద్యార్థులు జి. నిత్య, బి. మోక్ష ఎగ్జిబిట్ ను తిలకించిన వారికి ఎంతో చక్కగా



వివరించారు. గ్రీన్ ఎనర్జీ తో కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. నేటి సమాజంలో గ్రీన్ ఎనర్జీ ప్రాధాన్యత వివరించారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థులు వివరించిన తీరు వినే వారిని ఎంతగానో ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, పలు మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఎగ్జిబిట్ తిలకించి విద్యార్థులను, ఉపాధ్యాయులను మెచ్చుకున్నారు. సైన్స్ ఫెయిర్ లో ప్రథమ బహుమతి సాధించడంతో బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్, జిల్లా విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా విద్యార్థులు ప్రథమ బహుమతిని స్వీకరించారు. విద్యార్థులను వారు అభినందించారు. రాష్ట్రస్థాయికే కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం ప్రకటించారు. గైడు ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వించదగ్గ విషయమని, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సామూహిక జన్మదిన వేడుకలు



**కోదాడ టౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త**

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలను స్థానిక పెన్షనర్ భాగంలో బుధవారం నిర్వహించారు ఆ సంఘ యూనిట్ వేరే పెల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నవంబర్ డిసెంబర్ నెలలో జన్మదిన వేడుకలను పెన్షనర్లు సామూహికంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో హాజరైన ఆ సంఘ జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు మాట్లాడుతూ వివిధ శాఖలలో సుదీర్ఘ కాలం పనిచేస్తూ పదవీ విరమణ చేసిన పెన్షనర్లు ఆరోగ్యం పరమైన జాగ్రత్త తీసుకోవాలని సూచించారు ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల కు నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సహకారం అందించాలన్నారు అదేవిధంగా సీనియర్ సిటిజనులకు అందవలసిన ప్రయోజనాలను సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఆ సంఘ సభ్యులు విద్యాసాగర్ పరకాల జానయ్య హాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి.



**.......... కోదాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారణమైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షతతోనే అసలు దోషి ని విడిచిపెట్టి కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగమును సస్పెండ్ చేయటం సహించరానిదన్నారు. కాంగ్రెస్ నేతలు సైతం ఈ అంశంపై నోరు మెదపడం లేదని, ఇందుకు కారణం ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. బలమైన. సామాజిక వర్గం కనుకనే చిలుకూరు ఎస్సైని సస్పెండ్ చేయడం లేదని ఆయన ఆరోపించారు. నియోజకవర్గానికి బాధ్యత వహించే నేతలు సైతం ఇలా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. న్యాయం జరిగే వరకూ లలితమ్మ కుటుంబానికి, ఎమ్మార్పీఎస్ దళిత సంఘాలకు తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## నూతన సంవత్సర వేడుకలు



**నడిగూడెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ 2026 ఆకారంలో విద్యార్థులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో నూతన సంవత్సరంలో విద్యార్థిని విద్యార్థులు కొత్త ఉషస్సులతో కొంగొత్త లక్ష్యాలతో భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకొని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని పాఠశాల ప్రిన్సిపల్ బుస సులోచన కరస్పాండెంట్ బుస్సా మహేష్ కోరారు. అనంతరం విద్యార్థులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేశారు. ప్రతి తరగతిలో విద్యార్థులు కేకులు పంచుకొని పాత సంవత్సరానికి గుడ్ బై చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిరాజ్, రాంబాబు, సైదులు, లక్ష్మీ, భవాని, మల్లికా ,రజియా, సాజిదా, వీర కుమారి ,జ్యోతి, నిశిత, నాగమణి ,విజయ, స్వప్న పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక పశు వైద్యశాలలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. పశువైద్యాధికారులు అఖిల, రవికుమార్, సిబ్బంది కేక్ కట్ చేసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పేద విద్యార్థినికి కత్రం ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**అనంతగిరి డిసెంబర్ 31 ప్రభాత వార్త:**

ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పేద విద్యార్థినికి కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వస్థాపకుడు కథనం శ్రీకాంత్ రెడ్డి అండగా నిలిచారు. మండల పరిధిలోని పాలవరం గ్రామానికి చెందిన భూక్య ఉషశ్రీ ఉత్తరప్రదేశ్ లోని వారణాసి ఐఐటీలో కెమికల్ ఇంజనీరింగ్ సీటు సాధించింది కాగా తన చదువుకు పేదరికం అడ్డుగా మారింది. విషయం తెలుసుకున్న కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ రెడ్డి తన ఫౌండేషన్ సభ్యులతో విద్యార్థినికి చదువు పూర్తి అయ్యేంతవరకు పూర్తి ఖర్చులను తన భరిస్తానని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా మొదటి సంవత్సరంకు గాను రూ.22,900 వేలు విద్యార్థిని ఉషశ్రీ కి అందజేశారు. ఉన్నత చదువులకు పేదరికం అడ్డు గోడగా ఉండొద్దని సంకల్పంతో కత్రం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులకు అందిస్తున్న భరోసా అభినందనీయమ్మనారు.ఈ సందర్భంగా చనుపల్లి సర్పంచ్ నల్ల భూపాల్ రెడ్డి విద్యార్థినికి 2000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు కొనగండ్ల వీరారెడ్డి, కత్రం చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు బుడిగ రామాంజనేయులు,ముడియాల సత్యనారాయణ రెడ్డి, మట్టపల్లి సైదులు,మట్టపల్లి పుల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

**నడిగూడెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి విరాళం అందజేశారు. కోదాడ పట్టణానికి చెందిన ఉల్లెందుల వెంకటకృష్ణ, పూర్ణిమ దంపతులు, కుమార్తెలు పుష్కర, పూర్వీక లు రూ.10,116 బుధవారం విరాళంగా అందజేశారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం, కె వి ఎస్ ఎన్ గుప్తా, వందనపు సూర్యప్రకాశరావు, చెన్నూరి వెంకటేశ్వర్లు, మహేష్, దివ్వెల శ్రీనివాసరావు, గజ్జి అప్పారావు, వందనపు మోహన్ రావు, దయాకర్, భోనగిరి ఉపేందర్, చెన్నూరి లోకేశ్వరరావు, వందనపు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ



**నడిగూడెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

మండలంలోని రామాపురం గ్రామంలో నడిగూడెం పశు వైద్యశాల ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. సర్పంచ్ బూతుకూరి వెంకటరెడ్డి , ఉప సర్పంచ్ మందుల నాగార్జున రావు శిబిరాన్ని ప్రారంభించారు. గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి అఖిల, రవికుమార్ నాయకులు తిప్పిరెడ్డి చిన్న కోటిరెడ్డి, బుచ్చయ్య, సిబ్బంది నాగేశ్వరరావు, మహేష్, గోవర్ధన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాల ఏర్పాటు



**నడిగూడెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

మండలంలోని ఈ.కే.పేట తండాలో గ్రామ ప్రజల సౌకర్యము నిమిత్తం వీధి దీపాల ఏర్పాటు చేశారు. సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి ఆధ్వర్యంలో వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తీర్చారు.రాత్రి వేళల్లో గ్రామ ప్రజలు ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించేందుకు ఈ దీపాలు ఉపయోగపడనున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు ప్రమీల, వార్డు సభ్యులు ధారావత్ అమ్రు, మాధర్, కౌసల్యతో పాటు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పాలకవర్గం మాట్లాడుతూగ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.వీధి దీపాల ఏర్పాటు వల్ల గ్రామంలో భద్రత మెరుగుపడి, రాత్రి సమయంలో ప్రమాదాలు తగ్గుతాయని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బుద్ధవనం సందర్శించిన వియత్నాం బౌద్ధ భిక్షువులు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 31

వియత్నాం దేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు బౌద్ధ భిక్షునీలు బుధవారం బుద్ధవనాన్ని సందర్శించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని బౌద్ధ అధ్యయన కేంద్రంలో పరిశోధన చేస్తున్న వియత్నాం బౌద్ధ భిక్షువులు మరియు భిక్షునీలు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నాగార్జున కొండ మహాస్తూపాన్ని అలాగే మ్యూజియం లోని చారిత్రక శిల్పాలను సందర్శించిన అనంతరం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనాన్ని సందర్శించారు. వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,



ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్రలు స్వాగతం పలికి బుద్ధవనం విశేషాలని వివరించారు. త్రిరత్న, దాతు పూజ నిర్వహించిన అనంతరం మహా స్తూపం సమావేశ మందిరంలో లఘు చిత్రాన్ని వీక్షి ంచారు. వీరికి బుద్ధ వనం వివరాలు తెలియచేసే బ్రోచర్లను అందజేశారు.




## సాయి సంతోష్ కు సి ఎ సర్టిఫికెట్ ప్రధానం

త్రిపురారం, డిసెంబర్ 31. ప్రభాతవార్త:.

స్థానిక ప్రముఖ విద్యాసంస్థ ఆల్ఫా ఆంగ్ల మాధ్యమం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సరికొండ సాయి సంతోష్ కు చార్టెడ్ అకౌంటెంట్ మెంబర్ షి ప్ సర్టిఫికెట్ ను హైదరాబాదులోని శిల్పకళా వేదిక ఎందు సీఏ కన్వకే షన్ అందజేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎంఏ సలీం తెలిపారు. బుధవారం సాంఘికంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ నుండి పదవతరగతి(2013 2014 బ్యాచ్) వరకు తమ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన సాయి సంతోష్ నిరుపేద కుటుంబంలో జన్మించి తల్లిదండ్రుల కృషి పట్టుదలకు చెల్లించిన ఆయన ఉన్నత స్థానంలో నిలవాలని దృఢ సంకల్పంతో తాను, తమ ఉపాధ్యాయ బృందం ఇచ్చిన ప్రోత్సాహంతో మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల్లో ప్రత్యేక శిక్షణ పొంది చార్టెడ్ అకౌంటెంట్ గా పట్టా పొందడం అభినందనీయమన్నారు. ద చైర్మన్ !! మెంబర్స్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచ్ సౌత్ ఇండియా రీజినల్ కౌన్సిల్ ఆఫ్ ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్




అకౌంటెంట్ ఇండియా వారి చేతుల మీదుగా పట్టా పొందడం హర్షనీయమన్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన ముగ్గురు విద్యార్థులు చార్టెడ్ అకౌంటెంట్ గా పట్టా పొంది స్థిరపడటం అభినందనీయమన్నారు. వారి స్ఫూర్తితో విద్యార్థులు తమకున్న అభిరుచులకు అనుగుణంగా జీవితంలో స్థిరపడే మంచి కోర్సులను ఎంపిక చేసుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆయన అభిలషించారు.

## ఉపకార వేతనాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవలి

.షెడ్యూల్డ్ కులముల, అభివృద్ధి శాఖ అధికారి. కె.దయానంద్ రాణి.

సూర్యాపేట, డిసెంబర్31 ప్రభాతవార్త

:పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు గడువు తేది. 31.03.2026 కి పొడిగింపు.202526 విద్యాసంవత్సరానికి గానూ జిల్లా లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో వివిధకోర్సులలో విద్యనభ్యసిస్తున్న అర్హులైన యస్.సి. విద్యార్థులు ఫ్రెష్ మరియు రెన్యువల్ కుగాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోనుటకి చివరి తేది,31.12.2025 నుండి 31.03.2026 వరకు పొడిగించారని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధిఅధికారి శ్రీమతి కె. దయానంద రాణి గారు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ విషయాన్ని,అందరూ గమనించి విద్యార్థుల ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ పోస్ట్ మెట్రిక్ ఫ్రెష్,రెన్యువల్ కోసం ఈ పాస్ వెబ్ సైట్ ఆన్లైన్ చేసుకోవాలని తెలిపారు.

## జీవాలకు నట్టల నివారణ పంపిణీ

త్రిపురారం, డిసెంబర్ 31. ప్రభాత వార్త:.



పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో జీవాలలో వ్యాధుల నివారణకు ముందస్తుగా చేపట్టే చర్యల్లో భాగంగా నట్టాల నివారణ మందులను పంపిణీ చేస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ చందూరి నాగేంద్ర అన్నారు. బుధవారం మండలంలోని కంప సాగర్ గ్రామంలో సర్పంచి కొండ రమాదేవి భాస్కర్, అంజన పల్లి పశు వైద్యాధికారి డాక్టర్ సంకల మద్ది శశికళ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మండలంలోని పలు గ్రామాలలో తమ శాఖ ఆధ్వర్యంలో జీవాలకు నట్టల మందు తాపించినట్లు, దానివల్ల జీవాలను ఆశించిన అంతర్పరాన్న జీవులను చంపడంతో పాటు గొర్రెలు ఆరోగ్యవంతంగా ఉండి మాం స ఉత్పత్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ ఎండి అసిమ్ హుస్సేన్, రామ్ కోటి, సిబ్బంది గోలి కృష్ణ, రేణుక తదితరులున్నారు.

## అందరి సహకారంతో సమర్థ ఎన్నికల నిర్వహణ

త్రిపురారం,డిసెంబర్ 31. ప్రభాతవార్త:.



గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల (2025) నిర్వహణలో భాగంగా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు అందరి సమన్వయ సహకారంతో సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహించినట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమర్థ నిర్వాహణకు గాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ఇటీవల ఉత్తమ పురస్కారం అందుకున్న ఆమెను, స్థానిక పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేందర్ ను బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరము ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు మండలంలోని 32 గ్రామపంచాయతీలలో 8 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా మిగిలిన 24 గ్రామ పంచాయతీలకు గత నెల 14న ఎన్నికల నిర్వహించగా అందుకు అవసరమైన శిక్షణ, నామినేషన్ల స్వీకరణ, సామాగ్రి పంపిణీ ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణ, కౌంటింగ్ తదితర పలు అంశాలలో విధులు నిర్వహించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కి ఎంపీడీవో కున్ రె డ్డి విజయ కుమారి స్వీయ పర్యవేక్షణలో నిర్ణీ త సమయంలోగా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో ఆమె చేసిన కృషి అభినందనీయమ న్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్నఅన్ని శాఖల అధికారుల మెరుగైన పనితనంతో జిల్లాలోనే మండలానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు.అదే స్ఫూర్తితో రాబోయే పరిషత్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపేలా పనిచేయాలన్నారు. అనంతరం పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూనూతన సంవత్సరానికి స్వాగతంపలుకుతూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ గాజుల ప్రమీల, ఎంఈఓ రామావత్ రవి నాయక్, విద్యుత్ ఏఈ అ డావత్ బాలు, శిక్షణ నాయబ్ తహశీ ల్దార్ రమ్య, సహాయ గణం కాధికారి దీపా రెడ్డి, ఏపీవో శ్యామల, ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, సంతోష, సీనియర్ అసిస్టెంట్లు చెన్నూరి భరద్వాజ్, మతిన్ బాబా, స్టేజ్ 1 స్టేజ్ 2 అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# మిత్రమా మేమున్నాం

డిసెంబర్ 31, ప్రభాతవార్త

:ప్రాణ స్నేహితుడు అనారోగ్యంతో అకాల మరణం చెందగా, ఆ మిత్రుడి కుటుంబం రోడ్డున పడకుండా 200506 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ వంతు బాధ్యతగా అండగా నిలిచారు. గుర్రంపోడు మండలం పిట్టలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200506 విద్యా సంవత్సరంలో పదవ



తరగతి చదువుకున్న వేముల కొండలు (వెంకటాపురం గ్రామం) పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొండలు కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన స్నేహితులు నిర్ణయించుకున్నారు. పిట్టలగూడెం హైస్కూల్ మిత్రులందరూ సమన్వయం చేసుకుని తలా కొంత నగదు పోగు చేసి, మొత్తం 40,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సేకరించారు.బుధవారం రోజున మిత్రుల బృందం వెంకటాపురం గ్రామంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సేకరించిన నగదును అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. తమతో కలిసి చదువుకున్న కొండలు మరణం తమను తీవ్రంగా కలిచివేసిందని, వారి పిల్లల భవిష్యత్తు కోసం ఈ చిన్న సాయం చేశామని తెలిపారు. చిన్ననాటి స్నేహితులు చూపిన ఈ మానవత్వాన్ని స్థానికులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## గెలుపొందిన వార్డు సభ్యులను సన్మానించిన ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు

పెద్దవూర డిసెంబర్ 31 ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా పెద్దవూర మండలంలో పెద్దవూర గ్రామపంచాయతీ నుండి మూడో వార్డ్ మెంబర్ గా బొడ్డు వెంకటేశ్వర్లు, ముత్యాలమ్మ గుడి తండాలో 5వ వార్డ్ మెంబర్ గా రామావత్ సుజాత నాగేష్ గెలుపొందడం జరిగింది. వారిని పెద్దవూర ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మానించిన వారిలో నడ్డి రామాంజనేయులు (వినోద్), మాజీ సర్పంచ్ గర్నెకుంట,శ్యామల వర్మ,రావుల రాజు,చాట్ల శ్రీను ,యాద్రూ రామాంజనేయులు ,,బుడిగపాక వెంకన్న , కాంసాని శంకర్ ఫ్లెక్సీ తదితరులు పాల్గొన్నారు అలాగే ఇలాంటి విజయాలు మరెన్నో అధిగమించాలని కోరుకుంటూ స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.

### గర్యా నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి

పెద్దవూర డిసెంబర్ 31 ప్రభాత వార్త

మండల పరిధిలోని తుమ్మచెట్టు ఎక్స్ రోడ్డు దగ్గర పీ ఏ సీ ఎస్ మాజీ డైరెక్టర్ పెద్దవూర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామావత్ చీనా నాయక్ నివాసంలో వారి తండ్రి కీర్తిశేషులు రామావత్ గర్యా నాయక్ చిత్ర పటానికి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, ఎల్ ఐ సీ శంకర్ నాయక్,నిమ్మ నాయక్ తండ సర్పంచి బాబు నాయక్,పొట్టి వాని తండా సర్పంచి రమావత్ ప్రమీల బాసు,టీచర్ రవి బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నలకు మరింత సేవలో మన గ్రోమోర్..



**చింతపల్లి, 31డిసెంబర్, ప్రభాతవార్త :**

రైతన్నలకు మరింత సేవలు అందించేందుకు మన గ్రోమోర్ (కోరామండల్) స్టోర్లలో అందుబాటులో ఉంచినట్లు ఆ సంస్థ తెలంగాణ జోనల్ మేనేజర్ కుమార్ రాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మన గ్రోమోర్ బ్రాంచ్‌ని వర్చువల్ ద్వారా ఆయన

ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ మాట్లాడుతూ వ్యవసాయానికి కావలసిన అన్ని రకాల సేవలను మన గ్రోమోర్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. సరసమైన ధరలకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు కోరమండల్ గ్రోమోర్ షాపులలో లభిస్తాయన్నారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి దానికి బీమా సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు తమ పంటలకు మందులను పిచికారి చేసేందుకు ఎకరాకు రూ.400 చొప్పున చార్జితో డ్రోన్ పరికరాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అదేవిధంగా 30కిలోమీటర్ల పరిధిలోపు గ్రోమోర్‌లలో కొన్న వస్తువులను ఉచితంగా సరఫరా చేసే వీలును కల్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా రైతులు భూసార పరీక్షలు చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పురోహితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ చేతుల మీదుగా

ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడి శ్రీలక్ష్మి ౹ మ్మ, మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి, ఏరియా మేనేజర్ విష్ణు కుమార్, మార్కెటింగ్ మేనేజర్ సుధా కిరణ్, రిటైల్ స్టోర్ మేనేజర్ మధు, సిఈ బాలరాజు, ఫీల్డ్ సర్వీస్ అసిస్టెంట్ రాజు, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ కుమార్ రాజా, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, ఉపసర్పంచ్, రెహానా సిద్దిక్ బాబా, ఎల్లంకి అశోక్, రైతులు, స్థానిక వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## రెవెన్యూ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు మట్టి అక్రమ రవాణాపై కఠిన చర్యలు



**మర్రిగూడ, డిసెంబర్ 31 (ప్రభాత వార్త):**

మర్రిగూడ మండలంలో నిబంధనలకు విరుద్ధంగా మట్టి అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారంతో రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల తహసీల్దార్ జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈరోజు చెర్లగూడెం గ్రామ పరిధిలో తనిఖీలు చేపట్టగా, అక్రమంగా మట్టి తరలిస్తున్న ఒక టిప్పర్ వాహనం మరియు ఒక జేసీబీని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి వాహనాలకు సంబంధించిన యజమానులు, నిర్వాహకులపై వాల్టా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. అక్రమ మట్టి రవాణా సహించబోమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# ఆహారపు అలవాట్లపై అవగాహన పెంచేందుకే ఫుడ్ ఫెస్టివల్



**చింతపల్లి, 31డిసెంబర్, ప్రభాతవార్త :**

"విద్యార్థులకు చదువుతోపాటు ఆహాలవాట్లపై అవగాహన పెంచేందుకే ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని మాతృశ్రీ హైస్కూల్ ప్రిన్సిపల్ అంజన్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని మాతృశ్రీ హైస్కూల్‌లో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ ఆయన ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులే స్వయంగా రకరకాల వంటలతోపాటు చిరుతిళ్లను తయారుచేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. బాలబాలికలు బిర్యానీ కూడా తయారు చేసి ప్రదర్శించారు. పులిహోర, చికెన్, మటన్‌ఫ్రై, జొన్నరొట్టెలు, నువ్వుల లడ్డూలు, డబుల్‌కామీటా, మంచూరియా, తదితర వంటకాలు చేశారు. ఈ సందర్భంగా అంజన్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కల్పించడానికి, వారిలో దాగిఉన్న

సృజనాత్మకతను వెలికితీయడానికి ఫుడ్ ఫెస్టివల్ ఒక అద్భుతమైన వేదిక అని ఆయన తెలిపారు. విద్యార్థులకు జంక్‌ఫుడ్ వల్ల కలిగే నష్టాలను, ఏ ఆహారంలో ఏ విటమిన్లు ఉంటాయో విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ ఇంటిదగ్గర వండి తీసుకొచ్చిన పదార్థాలను ప్రదర్శించారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చలి దుస్తులు పంపిణీ చేసిన ఆర్యన్

**చండూరు, 31డిసెంబర్, ప్రభాతవార్త:**



చండూరులోని తుమ్మలపల్లి గ్రామంలో సేవా కార్యక్రమంలో భాగంగా చలికాలన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఉన్నటువంటి మహిళలకు చలి దుస్తుల పంపిణీ కార్యక్రమాలను తుమ్మలపల్లి 3వ వార్డుమెంబర్, యువ నాయకుడు సల్వాది ఆర్యన్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ఈ చలి దుస్తులే కాకుండా తుమ్మలపల్లి గ్రామంలో ఇకముందు కూడా అనేక కార్యక్రమాలను చేపడుతానని పేర్కొన్నారు. ఊరి అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తూనే ఉంటానని తెలిపారు. ఆయన వెంట కాశమల్ల అనిల్ తదితరులు ఉన్నారు.

# ఖమ్మం సభను విజయవంతం చేయండి



**చింతపల్లి, 31డిసెంబర్, ప్రభాతవార్త :**

ఖమ్మంలో నిర్వహించనున్న సీపీఐ100 సంవత్సరాల ముగింపు బహిరంగ సభకు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మండల కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅధితిగా హాజరై గత సంవత్సరం అమరజీవులైన సిపిఐ కార్యకర్తలకు, అమరజీవి విప్లవజాల కామ్రేడ్ పాక హనుమంతు, అమరజీవి కామ్రేడ్ హిడ్మా లకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు. 2026 నూతన సంవత్సరానికి సంబంధించిన సిపిఐపార్టీ సభ్యత నమోదుకు సభ్యత్వకార్డులు గ్రామశాఖ అధ్యక్షులకు అందజేసి, గ్రామ గ్రామాన సభ్యత్వాన్ని విజయవంతం చేయాలన్నారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు గ్రామ సభలు నిర్వహించి కార్యకర్తలందరు హాజరయ్యేలా చేయాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన ఉపసర్పంచ్, వార్డు మెంబర్లకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పాండురంగారావు, మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజాలరావు, కార్యదర్శి పోలే వెంకటయ్య, మండల కార్యవర్గ సభ్యులు మల్లోజు శేఖరా చారి, కొడిదాల వెంకటయ్య, వేముల బుచ్చయ్య, పల్లపు లక్ష్మయ్య, షేక్ శంశోద్దిన్, పార్టీ సభ్యులు బాదం మల్లేష్, కంబాలపల్లి లక్ష్మయ్య, ముస్కు వెంకటయ్య, వెంకటయ్య, జోగు శ్రీరాములు, మల్గం నరసింహ, ఇద్ధి రాములు, వింజమూరి నరసింహ, నల్లగాసు నరసింహ, ముదిగొండ లక్ష్మయ్య, యాచారం శ్రీశైలం, కానూరు వీరయ్య, కకుర్మేటి రాములు, జల్లెల వెంకటయ్య, గోడేటి నరసింహ, గ్యార పరశురాములు, కోడిదూటి సైదులు, మాధగోని యాదయ్య, పోలే లాలయ్య, గుణమోని రాములు తదితరులు పాల్గొన్నారు.

## డాన్ బోస్కో కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు



**చండూరు, 31డిసెంబర్, ప్రభాతఎ3ార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు. 2025 సంవత్సరానికి వీడుకోలు పలుకుతూ ఈ సంవత్సరంలో జరిగిన మంచి చెడులను వివరిస్తూ నాటకాన్ని ప్రదర్శించారు.. 2026 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ విల్సన్ మాట్లాడుతూ 2026 సంవత్సరం విద్యార్థులందరికి మంచి విజయాలను, సంతోషాలను ప్రసాధించాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ మరియన్న ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేసారు. విద్యార్థులు తమ యొక్క తరగతి గదులను అలంకరించుకొని కేక్ కట్ చేసుకున్నారు. విద్యార్థులు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను తిరిగి ఇప్పించిన కొండమల్లేపల్లి పోలీసులు



**కొండమల్లేపల్లి, 31డిసెంబర్, ప్రభాతవార్త:**

సెల్‌ఫోన్‌లను పోగోట్టుకున్న పలువురు బాధితులకు కొండమల్లేపల్లి పోలీసులు రికవరి చేసి అప్పగించారు. చెన్నారం నివాసి అయిన వి. యాదయ్య, కొండమల్లేపల్లి నివాసి కొప్పెర శ్రీశైలం, దేవరకొండ మండలం సూర్య తండ నివాసి కొర్ర నరేందర్, కొండమల్లేపల్లి నివాసి అయిన జక్కుల నరేష్, చెన్నారం నివాసి అయిన రమావత్ బోడక, చింతపల్లి మండలం వెంకటంపేట నివాసి అయిన దాసరి రామకృష్ణ, నాంపల్లి మండల ముష్టిపల్లి నివాసి అయిన రామవత్, పెద్దాపురం మండలం వెలమగూడ నివాసి వంగూరి ఆంజనేయులు, నాగర్ కర్నూల్ జిల్లా వనపర్తి నివాసి రామచంద్రయ్యలు వారి వారి పనులనిమిత్తం కొండమల్లేపల్లికి వచ్చిన సందర్భంలో అనుకోకుండావారి సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారు. అనంతరం వారు కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఈమధ్య కొత్తగా వచ్చిన సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి సెల్ఫోన్ వాడుతున్నవారి వద్ద నుంచి రికవరీ చేసి బుధవారం వారి సెల్ ఫోన్‌లను వారికి అప్పగించారు. ఈ సందర్భంగా తిరిగి ఫోన్‌లు లభించడంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విప్లవ యువ కేతనం కామ్రేడ్ యానాల వీరారెడ్డి

### పోలే పవన్ పి.డి.ఎస్. యు. జిల్లా కార్యదర్శి

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 31** ఉమ్మడి నల్లగొండ జిల్లా పీడీఎస్ యూ పూర్వ అధ్యక్షులు కామ్రేడ్ యానాల వీరారెడ్డి 35వ వర్ధంతి సందర్భంగా పీడీఎస్ యూ జిల్లా కమిటీ అధ్యక్షులు పోలె పవన్ అధ్యక్షతన నకిరేకల్ పట్టణంలోని అరుణోదయ పారామెడికల్ కాలేజ్ లో వీరారెడ్డి సభ జరిగింది. ఈసభలో పీడీఎస్ యూ పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్, పూర్వ సహాయ కార్యదర్శి అంబటి చిరంజీవి పాల్గొని మాట్లాడుతూ..కామ్రేడ్ యానాల వీరారెడ్డి నవ యవ్వన ప్రాయంలోనే విప్లవోద్యమంలోకి అడుగు బెట్టి సమాజ మార్పును కోరుకున్నాడని అన్నారు. విద్యార్థి నాయకుడుగా నిరంతరం విద్యార్థి సమస్యల పరిష్కారంకై అలుపెరుగని పోరాటం చేశాడు. పార్టీ పిలుపందుకొని దేవరకొండకు వెళ్లి ఉద్యమ విస్తరణ చేశాడాని, నాటి సామజిక వెనకబాటుకు కారణమైన సారా కాంట్రాక్టర్ల, దళారీల దోపిడీకి వ్యతిరేకంగా పీడీత ప్రజలను ఏకం చేసి సారా వ్యతిరేకం పోరాటం నడిపాడని అన్నారు. కూలీ రెట్ల పెంపు, జీతగాండ్ల సమ్మెలో అణగారిన వర్గాలను ఏకం చేశాడాని, కూలీ రేట్లు పెంచాడని అన్నారు.కామ్రేడ్ వీరారెడ్డి అగ్రకుల బ్రాహ్మణ ఫాసిస్ట్ మతోన్మాదాన్ని నిరసిస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మతోన్మాద వ్యతిరేక సభకు దేవరకొండ, మల్లేపల్లి నుండి



జన సమీకరణ కోసం తిరుగుతున్న క్రమంలో జరిగిన యాక్సిడెంట్ లో అమారుడై నేటికీ ముప్పైదెండ్లు గడుస్తున్నద . వీరారెడ్డి ఆకాంక్షించిన నూతన ప్రజాస్వామిక విప్లవ లక్షియం నెరవేరెంత వరకు ప్రజల హృదయాలలో వీరారెడ్డి స్థిరస్థాయిలో బతికే ఉంటాడని అన్నారు. నేడు దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం అత్యంత ఫాసిస్ట్ విధానాలు అనుసరిస్తున్నాడని అన్నారు. కార్పొరేట్ అభివృద్ధే దేశ అభివృద్ధిగా మోడీ విధానాలున్నాయని దుయ్యబట్టారు. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీలను, విప్లవకారులను హత్య చేస్తున్నారని తెలిపారు. ఈ విధానాలపై వీరారెడ్డి అందించిన పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని, అడవులను, దేశ వనరులను కాపాడుకోవాలిఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నాయకులు రాజేష్, మల్లిక్, స్వామి, స్వప్న, అనిత, మహేశ్వరీ,రేణుక తదితరులు పాల్గొన్నారు.




# కొత్త సంవత్సరానికి ప్రణాళిక రూపొందించుకోవాలి

### డా.బెల్లి యాదయ్య ప్రధానాచార్యులు

**నకిరేకల్. ప్రభాతవార్త. డిసెంబర్ 31** నకిరేకల్ లో బుధవారం రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం నిర్వహించిన ఫ్యూచర్ ప్లాన్ 20 26 కార్యక్రమానికి అధ్యక్ష వహించి మాట్లాడిన ప్రధాన ఆచార్యులు విందులు వినోదాలు కేరింతలతో సరిపెట్టుకోకుండా విద్యార్థులు కొత్త సంవత్సరానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకొని ప్రణాళికతో విద్యను అభ్యసించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాద. ఏఐ జనరేషన్ గా జడ్ జనరేషన్ గా పిలువబడుతున్న ప్రస్తుత యువత నైపుణ్యలేమిలో కొట్టుమిట్టాడుతుందని, విద్యాసామర్థ్యాల్లో వేటిల్లో వెనుకబడ్డారో గుర్తెరిగి తగిన శిక్షణ తీసుకోవాలని, శ్రవణ,భాషణ, పఠన, లేఖన, ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించుకుని నిరంతర అధ్యయనంతో లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నాగు మాట్లాడుతూ



భవిష్యత్ ప్రణాళిక ఉంటే ప్రతి విద్యార్థికి విజయం తథ్యం అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులతో ఖిఫ్యూచర్ ప్లాన్ 2026ఖి పై అధ్యాపకులు కార్యశాల నిర్వహించారు. కార్యక్రమానికి కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు డి.శివశంకర్ అనుసంధాన కర్త గా వ్యవహరించగా అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, శంకర్, రవీందర్, ఉపేందర్,నర్సింహాచారి, సుభాషిణి, కార్యాలయ సిబ్బంది సుదర్శన్ , కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు

# రైతులు యాప్ ద్వారా యూరియాను కొనుగోలు చేయాలి

చిట్యాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త



రైతులు తమ వ్యవసాయ అవసరాల మేరకు యూరియాను ప్రభుత్వం తీసుకువచ్చిన యాప్ ద్వారా కొనుగోలు చేయాలని అడిషనల్ డైరెక్టర్ నరసింహారావు అన్నారు. బుధవారం స్థానిక సింగిల్ విండో, మన గ్రోమోర్ సెంటర్లను పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడుతూ యూరియా కోసం ఇబ్బందులు పడకుండా క్యూ లైన్ లో నిలబడకుండా ఇంటి నుంచి రైతుకు నచ్చిన డీలర్ నుండి యూరియా కొనుగోలు చేసు కోవచ్చని ఆయన తెలిపారు. ఈ యాప్ ఉపయోగించే విధానాన్ని తెలుసు కొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా కొనుగోలు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ యాప్ ద్వారా ఏ డీలర్ దగ్గర ఎంత ఏరియా స్టాక్ ఉందో రైతుకు తెలిసిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, నకరికల్ వ్యవసాయ సహాయ సంచాలకుడు జానిమీయ, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, సింగిల్ విండో ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

చిట్యాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్త యువసేన అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. తనయుడు గుత్తా సుఖేందర్ రెడ్డి అడుగుజాడలలో పయనిస్తూ అందరి మన్ననలు పొందుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. మహిళలచే కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల ఆది మల్లయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తెరేటిపల్లి హనుమంతు, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, పెద్ద కాపర్తి సర్పంచ్ కాటన్ వెంకన్న, మాజీ కౌన్సిలర్ పందిరి గీత రమేష్, పాటి మాధవరెడ్డి, చేపూరి యాదయ్య, ఎద్దులపూరి కృష్ణ, బెల్లి సత్తయ్య యముడాల మధు, వేలుపల్లి శంకరయ్య, కుక్కల మోహన్, బొబ్బల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్లకు ఇటీవల పదవీ విరమణ చేసిన సర్పంచులు, కౌన్సిలర్లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# నాణ్యమైన విద్య వ్యాప్తికి కృషి చేయాలి

### ఎం జి యు వి సి 2026 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 31** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ను విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరములో ఉత్సాహంగా నాణ్యమైన విద్య వ్యాప్తికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, అకాడమిక్,ఆడిట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ప్రిన్సిపాల్ డా కె శ్రీదేవి, ఆచార్య కే అంజిరెడ్డి , హాస్టల్స్ డైరెక్టర్ దోమల రమేష్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా హరీష్ కుమార్, ఐ క్యు ఏసి డైరెక్టర్ డా మిర్యాల రమేష్ , డా. రామచందర్ గౌడ్, సునీత, సమరీన్ కాజ్మీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో విజయాలు సాధించాలి



**చిట్యాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త** 2026 నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ సంబురాలు జరుపుకుంటున్న విద్యార్థులు ఈ సంవత్సరంలో విజయాలు సాధించాలని నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్ అన్నారు. బుధవారం రోజున పాఠశాలలో ముందస్తు ఆంగ్ల నూతన సంవత్సర సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది పద్మ, నమ్ముల ఆనందకుమార్, షేక్ షమీం, స్వాతి, ఎస్ జ్యోతి, రమాదేవి, ధనలక్ష్మి, జుబేదా, మాధవి, మోనిక, కీర్తి, సంపూర్ణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి అండగా వార్డు సభ్యులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 31** నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో ని 6వార్డు లో రెండు రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో జంగాల బర్రె చిన్న లింగమ్మ భర్త చిన్న వెంకన్న గుడిసె కరెంట్ షాట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమై ఇల్లు,గుడిసె,వారి యొక్క బట్టలు, వస్తువులు అన్ని పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న నార్కెట్పల్లి 6వ వార్డు సభ్యులు బకరం జనార్ధన్, ఐదవ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి బండారు చందు వారికి 50 కిలోలు బియ్యము అందజేశారు. వారికి ఎల్లవేళలా సేవకుడిగా అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో రుద్రాక్ష భాస్కర్, పాల పరశురాం, మంద శంకర్, మంద స్వామి, లింగాల దేవేందర్, కొత్తూరు నవీన్, పందుల రాకేష్, మద్దెల మధు, యనమల నరసింహ, మంద భరత్, జీడిమెట్ల మధు, మంద గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వేములను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 31,, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశంను నకిరేకల్లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించి, శబరిమల అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందజేశారు.






# ఆపరేషన్ చబుత్రతో నల్గొండ జిల్లాలో కట్టడి

రెండు రోజుల్లో 300 మందికి పైగా కౌన్సిలింగ్

– 337 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి డిసెంబర్ 31** నల్గొండ జిల్లా వ్యాప్తంగా నేరాలు, రోడ్డు ప్రమాదాలు, యువతలో పెరుగుతున్న చెడు అలవాట్లకు కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ చేపట్టిన" ఆపరేషన్ చబుత్ర " కార్యక్రమం స్పష్టమైన ఫలితాలు ఇస్తోందని అన్నారు.గత రెండు రోజుల వ్యవధిలో జిల్లావ్యాప్తంగా 300 మందికి పైగా యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. పట్టుబడిన వారిలో అధిక శాతం యువకులే ఉండటం గమనార్హం అని తెలిపారు.ఈ ఆపరేషన్‌లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై దృష్టి సారించడం జరిగింది.ఈ క్రమంలో 337 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అలాగే 62 పెట్టీ కేసులు నమోదు కాగా, అందులో 54 మందిని కోర్టులో హాజరు పరచడంతో రూ.56 వేల జరిమానా విధించబడింది.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటూ 100కు పైగా వాహనాలను సీజ్ చేసి మొత్తం 481 ట్రాఫిక్ చలాన్లు విధించి రూ.3,51,665 జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు.గత మూడు రోజులుగా నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ పట్టణాల్లో అర్ధరాత్రి వేళ 30 ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు నిర్వహించి పట్టణాలను అష్టదిగ్బంధం చేసి జల్లెడ పట్టే విధంగా చెకింగ్‌లు చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ సహాయంతో మత్తు పదార్థాల కోసం తనిఖీలు నిర్వహించారు.ఈ ఆపరేషన్ వల్ల పట్టణాల్లో నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాలు తగ్గుదల కనిపిస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో ఆపరేషన్ చబుత్రను డిసెంబర్ 31 వరకు కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారు, అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతూ న్యూసెన్స్ సృష్టించే ఆవారా, పోకిరీలపై మరింత కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రానున్న డిసెంబర్ 31వ తేదిని నల్గొండ జిల్లా ప్రజలు పోలీస్ శాఖ సహకారంతో" యాక్సిడెంట్ ఫ్రీ, ఇన్సిడెంట్ ఫ్రీ "గా మార్చాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంట్లోనే జరుపుకోవాలని సూచించారు. యువత తమ జీవితాలను సరైన దిశలో నడిపించి, తల్లిదండ్రులకు గర్వకారణంగా మారుతూ, సమాజానికి ఉపయోగపడే విధంగా 2026వ సంవత్సరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తా

నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ బి .చంద్రశేఖర్



**నల్గొండ. ప్రభాతవార్త .ప్రతినిధి డిసెంబర్ 31** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తాను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించి న బి. చంద్రశేఖర్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిసిసి బ్యాంక్ సీఈవో శంకర్ నాయక్,కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, నల్గొండ తహసీల్దార్ పరుశురాం, ఈ జిల్లా మేనేజర్ దుర్గా రావు,కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు,జిల్లా కలెక్టర్ సీసీలు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి,పలువురు మీడియా ప్రతినిధులు, తదితరులు పూల మొక్కలు,పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

# అట్టహాసంగా గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ సంస్థ ఆవిర్భావం



**నల్లగొండ, ప్రభాత వార్త. డిసెంబర్ 31.**
వ్యాపారమే కుల వృత్తిగా ఎంచుకున్న వైశ్యులకు వ్యాపారాలు రోజురోజుకు బలహీనపడటం కులవృత్తిని వదిలి వేరే వృత్తి చేపట్టడం రాక ఇబ్బందులు పడుతున్న వ్యాపారస్తులందరినీ ఒకే వేదిక మీదికి తీసుకువచ్చి వారి వ్యాపార అభివృద్ధికి ఒకరికొకరు సహాయం చేసుకునేందుకుగాను, గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ అనే సంస్థ, ఘనంగా అట్టహాసంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని విశిష్ట గ్రాండ్ హోటల్లో ఆవిర్భవించింది. నిధి సంస్థ ఆధ్వర్యంలో ఈ సంఘం రూపు దిద్దుకుంది. కార్యక్రమంలో వైశ్య సామాజిక వర్గానికి చెందిన డాక్టర్లు, న్యాయ వాదులు, ట్రేడర్స్ కిరాణా జనరల్ క్లాత్ పెట్టు జ్యువలరీ, హోటల్, ఐరన్ సిమెంట్, హార్డ్వేర్, తదితర వ్యాపారాలు నిర్వహించే వ్యాపారస్తులు పాల్గొని నిధి చాప్టర్ కు జిల్లా చైర్మన్గా సాయి కృష్ణ టెక్స్టైల్స్ ప్రొప్రైటర్ నాళ్ల వెంకటేశ్వర్లును ,వైస్ చైర్మన్గా గా ఉప్పల రవికుమార్, దాచేపల్లి భాను ప్రకాష్ లతో పాటుగా 11 మంది డైరెక్టర్లు 60 మంది వ్యాపారస్తులతోసంస్థ సీఈవో ఆమంచి రాజశేఖర్ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా జివిబిఎల్ ప్రెసిడెంట్ జిల్లా ప్రసాద్ మాట్లాడుతూ త్వరలో ప్రతి జిల్లాలో జీవి బి ఎల్ సంస్థలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.సంస్థ కార్యదర్శి కొండూరు వేణుగోపాల్,ఇప్పటికే సంస్థ ఆధ్వర్యంలో ఆరు చాప్టర్లను ప్రారంభించామని,సుమారు 30 కోట్ల వ్యాపారం సభ్యుల మధ్యన జరిగిందన్నారు. కార్యక్రమంలో టైటాన్ కౌన్సిల్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్, కార్యదర్శి కొండూరు రవీందర్,తరుణ్,కొండూరు వేణుగోపాల్, డాక్టర్లు రాజేశ్వరి, డాక్టర్ సందీప్ కుమార్, లకుమారపు శ్రీనివాస్, ఒరుగంటి పరమేశ ,దైవాదినం, పాల్గొన్నారు.

## రామలింగేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు

బాధ్యతలు స్వీకరణకు ముందు స్వామి సందర్శన



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 31** నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్గా నియమితులైన బడుగు చంద్రశేఖర్ జిల్లా పరిపాలన బాధ్యతలు స్వీకరించడానికి ముందు తెలంగాణ శ్రీశైలం గా భాసిల్లుతున్న నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం నల్లగొండ జిల్లాకు నూతన కలెక్టర్గా నియమితులైన బడుగు చంద్రశేఖర్, ఐ.ఎ.యస్. భాధ్యతలు స్వీకరించే ముందుగా శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి దేవాలయమును సందర్శించారు. వారికి దేవాలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, మరియు ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, అర్చక బృందం, అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు . అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదం తీర్థప్రసాదాలు అందజేసి స్వామి వారి శేష వస్త్రాలు తో సన్మానించి వేదాశీస్సులు అంద జేశారు. ఆయన వెంట నల్లగొండ రెవెన్యూ డివిజనల్ అధికారి వై. అశోక్ రెడ్డి, నార్కట్పల్లి తహశీల్దారు వెంకటేశ్వరరావు, దేవాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు


మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 31** నూతన సంవత్సరం 2026 సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజ లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారుకొత్త సంవత్సరం ప్రతి కుటుంబా నికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం అనే లక్ష్యాలతో మరింత వేగంగా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు.ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన రహదారులు, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా కల్పించే విధానాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. నూతన సంవత్సరం ప్రజల ఆశలు, ఆకాంక్షలను సాకారం చేసే సంవత్సరంగా నిలవాలని, ప్రజలందరి సహకారంతో తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ..

## హ్యాపీ న్యూ ఇయర్.. 2026కు విద్యార్థుల వినూత్న స్వాగతం

**చిట్యాల రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**



నూతన ఆశలు, కొత్త సంకల్పాలతో న్యూ ఇయర్ మన జీవితాల్లోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు ఆంగ్ల నూతన సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం పలికారు. హ్యాపీ న్యూ ఇయర్ 2026 అక్షరాల ఆకారంలో కూర్చొని విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్, ఉపాధ్యాయుల రాణి, లావణ్య, వేణు, లూసిక, స్వాతి, రాజేశ్వరి, యాదగిరి, హర్షిణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రమశిక్షణతో వరుసలుగా కూర్చొని అక్షరాలు, అంకెల రూపాన్ని స్పష్టంగా ఆవిష్కరించారు. విద్యార్థుల సృజనాత్మకత, సమిష్టి కృషిని ప్రతిబింబించిన ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ఇచ్చిన ఈ సందేశం పలువురిని ఆకట్టుకుంది.

## ఎంజియూ అధికారులకు అదనపు బాధ్యతలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 31** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని మైనారిటీ ఎస్సీ,ఎస్టీ,సెల్, ఓబీసీ సెల్ చైర్మన్లు, వెబ్ సైట్ మేనేజ్మెంట్, ఆల్యుమ్నై అఫైర్స్ నూతన కోఆర్డినేటర్ల నియామకం జరిగింది. ఎస్సీ ఎస్టీ సెల్ చైర్మన్ గా సైన్స్ కళాశాల అధ్యాపకులు డా ప్రేమ్ సాగర్, ఓ బి సి సెల్ కు డా ఏం జ్యోతి, మైనారిటీ సెల్ డా ఆర్ సబీనా హెరాల్డ్, ఎం జి యు వెబ్సైట్ మెయింటెనెన్స్ కోఆర్డినేటర్ గా కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకు రాలు ఎం జ్యోతిరాణి, అల్యూనా అఫైర్స్ కోఆర్డినేటర్ గా ఈ ఈఈ విభాగం అధ్యాపకురాలు టి మోనికను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో విద్యార్థుల సంక్షేమం కు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వారికి కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధికారులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## రాష్ట్రాల వాటాలో కేంద్రం కోత విధించడం సరైన విధానం కాదు

**ఎండి జహంగీర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**

**బీబీనగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాల హక్కులను పూట పూటకు హరిస్తూ రాష్ట్రాలపై అదనపు భారం వేస్తుందని కేంద్రం పథకాలలో రాష్ట్ర ప్రభుత్వ వాటాలను తగ్గిస్తూ రాష్ట్రాలపై అదనకు బారం మోగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. బుధవారం సిపిఎం మండల నాయకులు ఎరుకలి బిక్షపతి అధ్యక్షతన జరిగిన బీబీనగర్ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మారుస్తూ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ పేరుతో పథకాన్ని తీసుకురావడం జరిగిందని, పేరు మార్చడమే కాకుండా పథకంలో సమూల మార్పులు చేస్తూ గతంలో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 90 శాతం వాటాను భరించేది కానీ కొత్తగా తెచ్చిన పథకంలో మార్పు మూలాన రాష్ట్రం వాటా 60 శాతానికి మార్చి రాష్ట్రాలపై అదనపు భారాన్ని మోపుతుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానం ద్వారా రాష్ట్రాలపై ఏటా 1300 కోట్ల అదనపు భారం పడుతుందని అన్నారు. అదేవిధంగా జాతీయ మిషన్ అమలులో గతంలో రాష్ట్రాల వాటా 75:25 ఉండేది ప్రస్తుతం 60:40 కి మార్చారు. కేంద్రం నుండి 985.34 కోట్లు విడుదల కావలసి ఉండగా కేవలం 176.5 మాత్రమే కేంద్ర విడుదల చేసిందని అన్నారు. గతంలో ఐసిడిఎస్ నిర్వహణ కేంద్ర ప్రభుత్వమే



బాధ్యత వహిస్తూ 90!! నిధులను కేటాయించేది ప్రస్తుతం అట్టి నిధులను 60 శాతానికి మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయం, విద్యా రంగానికి సంబంధించిన కీలక రంగాల్లో కేంద్రం కేంద్రం కోతలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. గ్రామీణ సడక్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం90 నుండి 100!! నిధులు భరించేది ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం 60:40!! తగ్గించబడిందనిన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఇట్టి నిర్ణయాలను ఉపసంహరించుకొని రాష్ట్రాలపై అదనపు భారం వేయకుండా నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ బీబీనగర్ పరిధిలో ఉన్న ఎయిమ్స్ లో ఇంకా అనేక రకాల మౌలిక సదుపాయాలు లేక అక్కడికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దీనిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి మౌలిక వసతులు కల్పిస్తూ ఎయిమ్స్ ను త్వరితగతిన పూర్తి చేసి పూర్తిస్థాయి ఆరోగ్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం, మండల నాయకులు ఒవల్దాస్ సతీష్, సయ్యద్ ఉమర్, రేసు రామచంద్రారెడ్డి, బండారు శ్రవణ్, మేకల బాబు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**బీబీనగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**



:మండలంలోని గూడూరు గ్రామంలో ఇటీవల ఆకస్మిక మరణం చెందిన రాగీరు పొడిశెట్టి కుటుంబాన్ని బుధవారం సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్ తన పాలకవర్గంతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ఏర్పాటుచేసిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ వార్డు సభ్యులు అంకర్ల శ్రీనివాస్, మింగి సంజయ్ కుమార్, దంతూరి రాణి శ్రీనివాస్, తొర్పు నూరి బాలరాజ్ గౌడ్, అశ్విని, బింగి లావణ్య రమేష్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే

**గుండాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

మండలంలోని రామారం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అట్ల విష్ణువర్ధన్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రామారం గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుని భార్య సునీత, కుమారులు పృద్వి రెడ్డి, సుఖేష్, కుమార్తె స్ఫూర్తి లాలను ఓదార్చి, ఈ కఠిన సమయంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అట్ల విష్ణువర్ధన్ రెడ్డి మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు ద్యాప కృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, రామారం సర్పంచ్ మచ్చ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనేముంతలవిమల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రామిరెడ్డి, గుండాల గ్రామ సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య యాదవ్ ,వస్తా కొండూరు సర్పంచ్ లింగాల అనిల్, నాయకులు గంగాపురం నాగరాజు, కెమెడి రవికుమార్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## జీవాలలో రోగ నిరోధకతకు టీకాలు

**మాడుగులపల్లి, డిసెంబర్ 31ప్రభాత వార్త**



జీవాలలో, వ్యాధి నిరోధకతకు తెలంగాణ పశు సంవర్ధక శాఖ,కన్నెకల్ పశు వైద్యాశాలలో, బుధవారం నట్టల నివారణకు ఉచిత మందుల పంపిణీ, ఉచిత టీకాలను వేయడం జరిగింది. ఈ యొక్క ఉచిత నట్టల నివారణ కార్యక్రమమునకు సర్పంచ్ నాగరాజు యాదవ్ ముఖ్య అతిధిగా హాజరై జీవాలకు నట్టల మందులను వేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కన్నెకల్ పశు వైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, పాడి రైతులు రామలింగయ్య, సైదులు, శివసిబ్బంది,రవిచందర్, గోపాలమిత్ర ఉపేందర్ , మనీషా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీ కి వెళ్లే దారిలో స్తంభాల ఏర్పాటు

**బీబీనగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

మండలంలోని రాయరావుపేట గ్రామ పరిధిలో గల ఎస్సీ కాలనీ కి వెళ్లే దారిలో విద్యుత్ లైట్లు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు విద్యుత్ లైట్ల ఏర్పాటు కోసం బుధవారం స్తంభాలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొర్ర రమేష్, ఉపసర్పంచ్ యర్కల శివ గౌడ్, వార్డు సభ్యులు పండాల వేదన శ్రీహరి, బొర్ర సత్యలక్ష్మి ్మ వెంకటేష్, తిప్పర బోయిన జంగమ్మ జంగయ్య, చినాల రాజు, వెంకట కుమార్ కాంగ్రెస్ నాయకులు రంగోల్ల సతీష్, మాజీ వార్డు సభ్యులు రంగోల్ల జంగయ్య ఎరుకల సత్యనారాయణ మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ బ్రహ్మాచారి, నాయకులు రొంపి పోశయ్య, నరసింహ, చిత్తారి, రాపోలు రమేష్, బండారి కుమార్, రొంపి రమేష్, జంగయ్య, ఎర్రంబెల్లి ప్రకాష్, రొంపి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## శబరి యాత్రకు బయలుదేరిన స్వాములు

**బీబీనగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

మండలంలోని రాయరావుపేట, కొండమడుగు గ్రామంలోని అయ్యప్ప స్వాములు బుధవారం శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. స్వాములు ఇరుముడి కార్యక్రమం చేసుకొని అయ్యప్ప స్వామి సన్నిధికి బయలుదేరి వెళ్లారు. మండలంలోని రాయరావుపేట శ్రీ హరిహరపుత్ర సేవా సమితి ఆధ్వర్యంలో బయలుదేరిన స్వాములకు గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్ సంతోష దంపతులు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. కొండమడుగు సన్నిధానం స్వాములు ఉదయం నుండి ఇరుముడి కార్యక్రమం నిర్వహించి అయ్యప్ప సన్నిధికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రాజ మల్లేష్ గురు స్వామి బండమీది శ్రీరామ్ గౌడ్ గురు స్వామి, అరిగే వెంకటేష్ గురు స్వామి, ఇస్తారి గురు స్వామి, ఎరుకల బాలు గురు స్వామి, గాండ్ల రవి తదితర స్వాములు ఉన్నారు.




## తండాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి



**బీబీనగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

తండాల్లోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని సర్పంచ్ బానోత్ గోపి నాయక్ అన్నారు. మండలంలోని రాముని గుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని పలు తండాల్లో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు తన పాలకవర్గంతో కలిసి బుధవారం పర్యటించారు. ఐదు తండాల్లో ముఖ్యంగా విద్యుత్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయాలు, లైన్ సమస్యలు, ట్రాన్స్ఫార్మర్ సంబంధిత ఇబ్బందులను పరిశీలించి విద్యుత్ అధికారులకు తెలిపారు. తండాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను విద్యుత్ అధికారి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమ్లు నాయక్, లింగ్య నాయక్, లైన్మెన్ నరేందర్ నాయక్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ పాలకవర్గానికి సురేష్ గౌడ్ ఘన సన్మానం

**బీబీనగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

బీబీనగర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి తో పాటు వార్డ్ సభ్యులకు, గత మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, ఉప సర్పంచ్ కు సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్, టైగర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, టం టం భార్గవ్, పంద్యాల వెంకటేష్ గౌడ్, టైగర్ చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు పంజాల సబిత, వర్షిత్ గౌడ్, జనరల్ సెక్రెటరీ పంజాల సదానంద గౌడ్, కారింగుల రాకేష్ గౌడ్, మల్లారెడ్డి, అశోక్ శర్మ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లల సమగ్ర అభివృద్ధి సాధ్యం

**బీబీనగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



చిన్నారులను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించడం ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్ పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు సెక్టార్ సమావేశాన్ని మహాదేవపురం గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పిస్తుందని వాటిని సద్వినియం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా క్షేమ అధికారి కే. నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో అందించే ప్రతి ఆహారంలో పోషక విలువలు ఉంటాయని తెలిపారు. ఆన్లైన్ రిపోర్ట్, చిన్నారుల హాజరు, నాణ్యమైన ఆహారం అందించడం పై అనుసూచనలు సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుస్మిత, అంగన్వాడి సూపర్వైజర్ కే. లలిత, సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఈ యాప్ సద్వినియోగం చేసుకోవాలి

**ఇన్చార్జి ఏ డి ఏ సైదానాయక్**

మిర్యాలగూడ డిసెంబర్ 31 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలంలోని పలు ఎరువుల దుకాణాలను బుధవారం మిర్యాలగూడ ఇంచార్జి ఏ డి ఏ, మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదా నాయక్ తనిఖీ చేశారు. బుధవారం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతుల నుండి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ యాప్ ద్వారా యూరియా కొనుగోలు సులభంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. రైతులు క్యూలైన్లలో నిలబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, ఇంటి వద్ద నుంచే బుకింగ్ చేసి, తామెంచుకున్న దుకాణంలో సులభంగా యూరియా పొందుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు తమ అనుభవాలను వీడియోల ద్వారా పంచుకున్నారు.ఈ సందర్భంగా సైదా నాయక్ మాట్లాడుతూ,0 నుండి 1 ఎకరం వరకు ఉన్న రైతులకు ఒక దఫా,2 నుండి 5 ఎకరాల వరకు ఉన్న వారికి రెండు దఫాలు,5 ఎకరాల పైబడిన వారికి మూడు దఫాలుగాయాప్ ద్వారా యూరియా సరఫరా అందుబాటులో ఉంటుందని తెలిపారు.యాప్ వినియోగంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు వచ్చినా, సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ యాప్ పూర్తిగా రైతుల ప్రయోజనార్థమే ప్రవేశపెట్టినదని పేర్కొన్నారు. రైతులు యాప్‌ను విశ్వాసంతో వినియోగించి లాభపడాలని కోరారు. వారి వెంట మండల వ్యవసాయ విస్తరణ అధికారులు షఫీ, మాలవత్ రమేష్ నాయక్ రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని తొలగించడం సరైనది కాదు

మిర్యాలగూడ డిసెంబర్ 31 ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వర్యం చేస్తుందని,ఆ పథకాన్ని రక్షి ంచుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని యాద్గార్ పల్లిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి వీబీజీ రాంజీ అనే పేరుతో చట్టం చేయడం సరైంది కాదన్నారు. వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిల్లిట్ల సైదులు, రైతు సంఘం నాయకులు గోవింద్ రెడ్డి, సూర్యం, రామకృష్ణ, సీతారాములు, బిక్కు సాహెబ్, పిచ్చమ్మ, మైసమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# యాప్ తో రైతులకు యూరియా ఇబ్బందులు

**వేములపల్లి, డిసెంబర్ 31ప్రభాత**



యూరియా కొరకు కొత్తగా యాప్ బుకింగ్ చేయాలని తీసుకొచ్చారు దీనివల్ల రైతులు యాప్ తో బుకింగ్ చేయడం తెలియక యూరియా ఎక్కడో ఉన్నట్టు చూపిస్తుంది దీనివలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు కౌలు రైతులు పాసుబుక్కు లేక పట్టాదారు దూర ప్రాంతంలో ఉండి పాసుబుక్కులు ఇవ్వకపోవడం వలన యూరియా దొరకక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు దాదాపు 40 శాతం మంది కవులు రైతులు ఉన్నారు వరి పొలాలు నాట్లు వేసి 20 రోజులు కావిస్తున్న యాప్ తో బుకింగ్ చేయరాక యూరియా దొరకక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు సంబంధిత మంత్రిగారు యూరియా అందుబాటులో ఉందని చెప్తున్నారు. రైతుల ఇ బ్బ ం ద ్ ు ల ు తొలగించాలంటే వెంట నే యాప్ ను తొల గించి ఏ సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు గతంలో లాగే అగ్రికల్చర్ ఆఫీసర్లతోటి ఇప్పించాలని ఈరోజు వేములపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాదురు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కోరినారు లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామిరెడ్డి సిపిఎం మండల నాయకులు కోడిరెక్క వెంకన్న పెంటమల్ల సుకన్య రాములు తదితరులు పాల్గొన్నారు

# రెడ్ బకెట్ నూతన బ్రాంచ్ ప్రారంభం

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**



ఘుమఘుమలాడే రుచులతో బిర్యానీ ప్రియులకు నూతన సంవత్సర వేడుకలలో భాగంగా అతి తక్కువ ధరల కి రెడ్ బకెట్ బిర్యానీ బంపర్ ఆఫర్లు ప్రకటించింది. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ రెడ్డి బేకరీ ఐస్ హబ్ పక్కన అట్టహాసంగా రెడ్ బకెట్ సిట్టింగ్ రెస్టారెంట్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమాని బుడిగే శ్రీనివాస్ మాట్లాడుతూ.గత కొన్ని సంవత్సరాలుగా రెడ్ బకెట్ బిర్యాని ప్రారంభమై భోజన ప్రియులను ఎంతో ఆకట్టుకుంది అని అన్నారు. నాణ్యత రుచి అందిస్తూ జిల్లా ప్రజలను ఇప్పటికే ఆకర్షించింది అని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా పార్సల్లకే పరిమితమైన రెడ్ బకెట్, ప్రజల మన్ననలు పొంది ప్రజల ఆశీస్సులతో నూతన రెస్టారెంట్ ని ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా బిర్యాని ప్రియుల కోసం వన్ పర్సన్ బకెట్ బిర్యానీ, మినీ రెడ్ బకెట్ బిర్యానీ 250 ఎం.ఎల్ కూల్ డ్రింక్స్ కేవలం 289 రూపాయలకు 2 పర్సన్ రెడ్ బకెట్ బిర్యానీ మినీ రెడ్ బకెట్ బిర్యానీ 400 ఏం ఎల్ ఎల్ కూల్ డ్రింక్ ని 459కే అందిస్తున్నామని, త్రీ పర్సన్ రెడ్ బకెట్ బిర్యానీ మినీ రెడ్ బకెట్ బిర్యానీ 400 ఎం.ఎల్ కూల్ డ్రింక్స్ 619 రూపాయలు,5 పర్సన్ రెడ్ బకెట్ బిర్యానీ వన్ పర్సన్ రెడ్ బకెట్ బిర్యానీ 400 ఎం.ఎల్ కూల్ డ్రింక్ కేవలం 999 రూపాయలకే అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆఫర్ కేవలం రెండు రోజులు మాత్రమే ఉంటుందని కావున భోజనం ప్రియులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చరణ్ ,బషీర్, భరత్, వంశీ, మల్లేష్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా గ్రామాల వారిగా చేయాలి

**మోతె, డిసెంబర్ 31 ప్రభాత వార్త.**



.యూరియా సరఫరాను యాప్ బుకింగ్ విధానం లేకుండా గ్రామాల వారిగా రైతులకు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. బుధవారం మోతె మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సామాన్య రైతులకు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం, ఉన్నవారికి యాప్ డౌన్‌లోడ్ చేసి వినియోగించే పరిజ్ఞానం తక్కువగా ఉండడం, చాలా గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యలు ఉండటంతో యాప్ ద్వారా యూరియా పొందలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత రెండు రోజులుగా యాప్ బుకింగ్ ద్వారా యూరియా సరఫరా జరుగ ుతుందన్న ప్రచారం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు డీలర్లు యూరియాతో పాటు రైతులకు అవసరం లేని అదనపు ఎరువులు, మందులను బలవంతంగా అంటగడుతున్నారని ఆరోపించారు. రైతులకు అవసరం లేని ఎరువులు, మందులు విక్రయించకుండా వ్యవసాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.




# సంఘం బలోపేతానికి కృషి చేస్తా

మిర్యాలగూడ డిసెంబర్ 31 ప్రభాతవార్త



పట్టణంలో శ్రీ భవాని తాపీ సెంట్రింగ్ వడ్డెర వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా వల్లాల రవినీ ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వర్కర్స్ అందరికీ అందుబాటులో ఉండి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మంజూరు చేయిస్తాను అన్నారు. ఒక్కరూ సభ్యత్వం, వెల్ఫేర్ బోర్డు కార్డులు తీసుకొని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నారోజు సత్యనారాయణచారి, కోశాధికారి కుంచం మైసయ్య, కంచి కేశవులు, జూకంటి సత్యం, కోడి రెక్కమల్లయ్య, బల్లెం అయోధ్య, జూకంటి సీతయ్య, రెడ్డి చర్ల సాయి వరప్రసాద్, తాళ్లపల్లి నరసింహ వాస హరి. వసీం. మహేందర్ రెడ్డి. పగిళ్ల వెంకన్న. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మిర్యాలగూడ, డిసెంబర్ 31. ప్రభాతవార్త:.



మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం వారి సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామంలో తెలంగాణ మత్స్యశాఖ ఆధ్వర్యంలో రుద్రప్ప చెరువులో బుధవారం చాప పిల్లలను విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు స్వయం సమృద్ధి కొరకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన ప్రభుత్వ సహాయం అందించడంతో పాటు చెరువులు నీటి వనరులలో చేపలను పెంచేందుకు ప్రభుత్వం చర్యలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షేక్ భాను బేగం, నాయకులు ఆవుల దేవేందర్ రెడ్డి, బొడ్డు నరేష్ యాదవ్, ఆవుల హనుమంత రెడ్డి, మల్లయ్య,గ్రామ కార్యదర్శి బంటు సైదులు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# సర్పంచ్ వెంకట్ రెడ్డి ని అభినందించిన ఎంపీ

మిర్యాలగూడ, డిసెంబర్ 31 ప్రభాతవార్త



భారీ మెజారిటీ తో గెలిచిన మిర్యాలగూడ మండలం తుంగ పహాడ్ సర్పంచ్ బెడుదూరి వెంకట్ రెడ్డిని మంగళవారం నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘు వీర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘు వీర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. తుంగపహాడ్ గ్రామ పంచాయతీ కి అదనపు నిధులు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు కొత్త పరిశోధనల వైపు ఆలోచన చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** విద్యార్థులు తమ చదువు లో భాగంగా శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక అభిరుచులను పెంపొందించు కొని నూతన పరిశోధనలు, ఆవిష్కరణల కోసం కృషిచేసి ఆవైపుగా అడుగులు వేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపు నిచ్చారు బుధవా రం హుజూర్ నగర్ పట్టణం లో ని విజయ్ విద్యా మంది ర్ (వి వి ఎం) పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి విద్య బాల వైజ్ఞానిక ప్రదర్శ న. 2025 ముగింపు కార్యక్ర మం సందర్భంగా ఆయన పాల్గొని మాట్లా డుతూ ప్రతి విద్యార్థిలో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత పెరగాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆ దిశగా వారిని ప్రోత్స హించా లన్నారు. చిన్న వయసులో వి ద్యార్థులు సుస్థిర వ్యవసా యం, వ్యర్థ పదార్థాల నిర్వ హణ, ప్లాస్టిక్ ప్రత్యామ్నా యం, గ్రీన్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీ, వినోదాత్మక గణి తం ప్రాజెక్టు నమూనా, అలాగే ఆరోగ్యం, పరిశుభ్రత నీటి సంరక్షణ వంటి విషయాల్లో నూతన ఆలోచనలు చేసి వినూత్నంగా ప్రాజెక్ట్ నమూనా లను రూపొందించి తీసుకు రావడం అభినందనీయమ న్నారు. ప్రతి విద్యార్థి తార్కిక ఆలోచన, సాంకేతిక ప్రగతిని పెంపొందించు కోవాలన్నారు. పరిశ్రమలు వ్యవసాయ రంగానికి









సంబంధించి మరిన్ని కొత్త ఆవిష్కరణలను సాధించే దిశగా విద్యార్థుల ఆలోచనలు ఉన్నట్లు వారు రూపొందించిన మదర్ బోర్డ్, సెన్సార్, కోతుల బెడదను నివారించటం వంటి నమూనా లను బట్టి తెలుస్తుందన్నారు. విద్యా ర్థులు ఇదే మాదిరిగా భవిష్యత్తులో రాణించి గొప్ప శాస్త్ర వేత్తలుగా మేధావులుగా ఎదగాలని ఆకాం క్షించారు. అంతకు ముందు జూనియర్ విభాగం లో 121 మంది, సీనియర్ విభాగంలో 133 మంది ఇన్స్ పెయిర్ లో 64 మంది విద్యార్థులు ప్రత్యేకంగా రూపొందించిన ప్రాజెక్టుల నమూ నాలను ఆయన పరిశీ లించారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో వి శ్రీనివా సులు, జిల్లా విద్యాధికారి కే అశోక్, తహసీల్దార్ బండ కవిత, ఎంపీడీవో సుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ లు సైదా నాయక్ సలీం షరీఫ్ సైదా నాయక్ సలీం షరీఫ్ ఛత్రు నాయక్, జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, ఉపా ధ్యాయులు విద్యార్థులు ఇతర అధికారులు పాల్గొ న్నారు.




## ఎమ్ డి ఆర్ పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**






హుజూర్ నగర్ పట్టణం లోని ఎండిఆర్ హైస్కూల్ బుధవారం డిసెంబర్ 31 సందర్భంగా 2026 వ నూతన సంవత్సర ముందస్తు వేడుకలు అట్టహాసంగా జరుపు కున్నారు.ఈ కార్యక్రమం లో ఎండిఆర్ విద్యా సంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి ప్రిన్సి పాల్ నలబోలు భూపాల్ రెడ్డి, ఏవో పింగళి నర్సి రెడ్డి లు పాఠ శాలలో నూతన సంవత్సర కేక్ ను కట్ చేసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేసి కేకు ను, స్వీట్లు పంచిపెట్టారు. అలాగే ఎండిఆర్ విద్యా సంస్థల నూతన సంవత్సర క్యాలెండర్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థు లతో రూపొందించిన స్టిక్కర్ ను ఈ సందర్భంగా ఆవిష్కరించా రు. చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం లాగానే 2026 లో విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకొచ్చి పాఠశాలకు తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం విద్యా ర్థులు తల్లిదండ్రులు పాల్గొ న్నారు.

## పినాకిల్ స్కూల్ లో ఆహార ఉత్సవం

### 300 రకాల పదార్థాల ప్రదర్శన ......
### షడ్రుచులతో ఆహార పదార్థాలను తయారు చేసిన విద్యార్థిని విద్యార్థులు





**నేరేడుచర్ల డిసెంబర్ 31 ప్రభాత వార్త** నేరేడుచర్ల లోని పినాకిల్ స్కూల్ లో బుధవారం సాంప్రదాయ, పాశ్చాత్య వివిధ రకాల సుమారు 300 ఆహార పదార్థాలను విద్యార్థిని విద్యార్థులు షడ్రుచులతో తయారుచేసి ఆహార ఉత్సవాన్ని నిర్వహించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మదర్ ఆధ్వర్యంలో ఆహార సంస్కృతిని విద్యార్థిని విద్యార్థుల్లో విద్యతో పాటు భాగస్వామ్యం చేయాలని కొత్త రుచులను పరిచయం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన ఆహార ఫెస్టివల్ లో తెలంగాణ, ఆంధ్ర, ఫాస్ట్ ఫుడ్, చార్ట్ బండార్, శీతల పానీయాలు, కల్లు వివిధ రకాల శాకాహార మాంసాహార పదార్థాలను తయారుచేసి ప్రదర్శించారు, నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్, ప్రముఖ వ్యాపారవేత్త రాచకొండ రామచందర్ రావు, మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్ రావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్ రావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు, నేరేడుచర్ల హరివిల్లు శాఖ నారిసెల్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలత విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల పదార్థాలను రుచి చూసి విద్యార్థులను అభినందించారు, ఆహార పదార్థాలతో పాటు ఆహార పదార్థాలను తయారుచేసే సాంప్రదాయ వస్తువులను, ఇస్సురాయి, చాట, బుట్ట,గుంప, టి కేత్రి,బిందె ల తో పాటు ల్యాండ్ ఫోన్ రేడియో త్రాచు ప్రస్తుత ఉపయోగించని తదితర వస్తువులను ప్రదర్శించి గుర్తు చేశారు, ప్రదర్శనను తిలకించడానికి వచ్చినవారు, తల్లిదండ్రులు ప్రదర్శించిన ఆహార పదార్థాలను రుచి చూసి ఆహార పదార్థాల తయారీలో విద్యార్థుల నైపుణ్యాన్ని కొనియాడారు

## శ్రీ సత్యదేవునికి వైభవంగా సహస్రనామార్చనలు

**మేళ్ళచెరువు డిసెంబర్31 ప్రభాతవార్త**



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస ఉత్సవ 16వ రోజు కార్యక్రమాలలో భాగంగాశ్రీసత్యనారాయణస్వామివారికి సహస్రనామ అర్చనలు, ప్రత్యేక పూజలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 16వ పాషురగానం, పఠనం, కార్యక్రమాలను వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జనవరి 2 న శ్రీ కోదండ రామాలయంలో ధర్మ ధ్వజారోహణం

**నేరేడుచర్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లోనిశ్రీ కోదండ రామా లయంలో జనవరి 2 న శుక్రవారం అయోధ్య రామాలయంలో జరిగిన విధంగాధర్మ ధ్వజాన్ని ధ్వజారోహణ ను ఆవిష్కరిస్తున్నట్లు ఆలయ కమిటీ బుధవారం తెలిపారు, ఉదయం 8:30 గంటలకు పల్లకిలో ఊరేగింపుగా స్వామివారి దేవస్థానం చుట్టూ ప్రదక్షిణలు చేసి ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై స్వామి విశేషాలంకరణలో దర్శనం ఇస్తారని, అనంతరం విశేష అర్చన హనుమాన్ చాలీసా పారాయణం చేస్తు ధర్మ ధ్వజాన్ని ధ్వజా రోహణ, నీరాజన మంత్రపుష్ప తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ కోదండరాముడు కృపకు పాత్రులు కావాలని కోరారు

## స్పంధన జూనియర్ కళాశాలలో ముందస్తు నూతన సంవత్సర సంబరాలు

**నేరేడుచర్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోని స్పంధన జూనియర్ కళాశాలలో బుధవారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు, ఎన్ఎఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు



ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి కేక్ కట్ చేసివిద్యార్థినీ, విద్యార్థులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యడవెల్లి వెంకటరెడ్డి, కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీధర్, అధ్యాపకులు ఆంజనేయులు, ప్రభాకర్, సింధు, నగేష్, సైదిరెడ్డి, సతీష్, శ్రీనివాస్, నాగ ప్రసాద్, సిబ్బంది సుజాత ఉన్నారు.

## జాల సెయింట్ జాకారియా హై స్కూల్ లో నూతన సంవత్సర వేడుకలు



రాజాపేట డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాజాపేట మండలంలోని జాల గ్రామంలో గల సెయింట్ జకారియా హైస్కూల్ లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు .విద్యార్థులకు గత జ్ఞాపకాలతో కొత్త లక్ష్యాల వైపు అడుగులు వేద్దాం అందరు సంతోషంగా ఉండాలని ఆశిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు సెయింట్ జకరియా స్కూల్ కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ అకాడమిక్ కోఆర్డినేటర్ మన్నె వినయ్ కుమార్, ఉపాధ్యాయులు భగత్ సింగ్, యాకూబ్, నాగేందర్ రెడ్డి, నాగేశ్వర్, అశోక్ ,శ్రీనివాసులు, కృష్ణ బాయి కళ్యాణి, శైలజ, పల్లవి, సౌజన్య రమ్య, శిరీష మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రవీణ్ కుమార్ సాయం



రాజాపేట డిసెంబర్ 31 ప్రభాతవా

రాజపేట మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి ప్రవీణ్ కుమార్ మృతుల కుటుంబాలకు సాయం అందించేందుకు బుధవారం శ్రీకారం చుట్టారు. తాళ్లపల్లి ఫౌండేషన్ పేరుతో చైర్మన్ తాళ్లపల్లి ప్రవీణ్ కుమార్ బాధితులను పరామర్శించి ఓదారుస్తూ తోచిన విధంగా సాయం చేస్తున్నారు. అందులో భాగంగా రెండు కుటుంబాలకు బుధవారం సాయం అందించారు. తాళ్లపల్లి ఫౌండేషన్ తరపున తాళ్లపల్లి ప్రవీణ్ కుమార్ ఇటీవల మరణించిన కొత్త ఎల్లమ్మ కుటుంబానికి పెద్దల సమక్షంలో తోటి మిత్రులతో కలిసి ..2000 రూపాయలు ఆర్థిక సాయం చేసారు. తాళ్లపల్లి ఫౌండేషన్ తరపున ఇటీవల మరణించిన కోయ మహేందర్ కుటుంబానికి పెద్దల సమక్షంలో తోటి మిత్రులతో కలిసి 50 కిలోల బియ్యం అందజేసి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుల పెద్దలు పలువురు నాయకులు పాల్గొని తాళ్లపల్లి ప్రవీణ్ ను అభినందించారు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు




తుర్కపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామ సర్పంచ్ బొత్త రాములు మనుమడి జన్మదిన వేడుకల్లో తుర్కపల్లి మండల జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి హర్షవర్ధన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెండెం రవి. ఏశాల కృష్ణ. తునికి శ్రీనివాస్ గౌడ్, కళ్యాణ్ కొండల్, గడిపే ఇంద్రయ్య, జివిలికపల్లి మహేష్. కొత్త ఇంటి సురేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి సర్పంచులు సోమల వెంకటేశం, భూక్య రాజారాం నాయక్,, దొమ్మాట బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వీధులను శుభ్రం చేసిన పాలకవర్గ సభ్యులు.



రాజాపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు బుధవారం పారిశుద్ధ్య వారోత్సవాలు పురస్కరించుకొని వీధులను శుభ్రం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి చీపురి చేత పట్టి ప్రధాన వీధులలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. సర్పంచి కోయ మధు ఉపసర్పంచ్ నమిల కేదారి గౌడ్, వార్డు సభ్యులు ఉన్నారు. కార్యక్రమం నిర్వహించడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## సీనియర్ సిటిజన్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



రాజపేట డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాజాపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ 2026 క్యాలెండర్ లను, పిలుపు పత్రికల ను బుధవారం ఆవిష్కరించారు. సోమారం, లక్ష్మక్కపల్లి, కొత్త జాల, పంచాయతీ కార్యదర్శులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కిషన్ , జలీల్ , పంచాయతీ కార్యదర్శులు టాస్కా సభ్యులు భోగ జ్ఞానేందర్ కోశాధికారి, అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. మల్లగూడ గ్రామ సర్పంచ్ జెన్నాపల్లి బాల్ రెడ్డి , కుర్రారం సర్పంచ్ బొడ్డు భాస్కర్ , బేగంపేట్ సర్పంచ్ ఇండ్ల అనూష సుమన్, గ్రామ పంచాయతీ కార్యాలయం పాముకుంట వద్ద సర్పంచ్ రంగ నరేష్, సింగారం ఉపసర్పంచ్ కొవ్వూరి కర్ణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ల కర్ణాకర్ రెడ్డి, కారోబార్,,జాల గ్రామ పంచాయతీ వద్ద టాస్క క్యాలెండర్ 2026 టాస్క సభ్యులకు అందచేసారు

## పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్నికలు మాక్ పోలింగ్..




..ఆలేరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:

పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఆలేరు లో విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించే లక్ష్యంతో మాదిరి ఎన్నికలు మాక్ పోలింగ్ బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఎన్నికల విధానంపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. పాఠ్యాంశాల్లో నేర్చుకున్న ఎన్నికల నిర్వహణ విధానాన్ని ప్రయోగాత్మకంగా చూసినప్పుడు మరింత స్పష్టత ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. మాక్ పోలింగ్‌లో ఎన్నికల నోటిఫికేషన్ జారీ, అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ, అర్హత లేని దరఖాస్తుల తిరస్కరణ, తుది అభ్యర్థుల జాబితా ప్రకటన, ప్రచారానికి సమయం కేటాయింపు, నిర్ణీత రోజున ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన, ఎన్నికైన అభ్యర్థులకు సర్టిఫికెట్ల ప్రదానం వంటి అన్ని అంశాలను సమగ్రంగా అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి, హేమలత, డా. పోరెడ్డి రంగయ్య, జే. సైదులు, దూడల వెంకటేష్, కే. మల్లేశం, ఆదినారాయణ, జ్యోత్స్న, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.




## అక్రమంగా ఇసుక తరలిస్తున్న చల్లూరు వాసులు.

.. రాజాపేట డిసెంబర్ 31 ప్రభాతవా



రాజపేట మండలం చల్లూరు గ్రామస్తులు వాగుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. బుధవారం రైతులు తమ గోడును వెల్లబుచ్చారు. రెవెన్యూ పోలీసు అధికారులకు ఫోటోలు వీడియోలతో సహా మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా కొందరు యజమానులు ఇసుకను తోడేస్తూ ధనర్జన చేస్తున్నారని అన్నారు. గతంలో అక్రమ ఇసుక రవాణా విషయంలో ఐదు వేల రూపాయల జరిమానా విధించిన రవి అనే ట్రాక్టర్ యజమాని అదే అక్రమ ఇసుక దందా కొనసాగిస్తున్నాడని చెప్పారు. మరోసారి అక్రమ ఇసుక రవాణా చేస్తే తన ట్రాక్టర్ ను సీజ్ చేయాలని అధికారులకు చెప్పిన సదరు వ్యక్తి ఎలాంటి భయం లేకుండా యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నాడని చల్లూరు రైతులు తెలిపారు. అక్రమ ఇసుక దందాకు అధికారులు పోలీసుల భయం లేకపోవడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## పంచాయతీ కార్యదర్శికి సన్మానం

రాజపేట డిసెంబర్ 31 ప్రభాతవార్త



రాజాపేట మండలంలోని కురారం గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పవన్ కుమార్ కి పై స్థాయి ఉద్యోగం వచ్చినందువల్ల అతనికి వీడ్కోలు సన్మానం బుధవారం నిర్వహించారు. సర్పంచ్ బొడ్డు భాస్కర్,ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దల సమక్షంలో సన్మానించారు.

## అసెంబ్లీలో గళమెత్తిన ప్రతినిధులకు పాలాభిషేకం



రాజపేట డిసెంబర్ 31 ప్రభాతవా

తెలంగాణ ఉద్యమకారుల గురించి అసెంబ్లీలో పీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లు ప్రస్తావించడాన్ని అభినందిస్తూ బుధవారం రాజాపేట లో ముగ్గురు చిత్రపటాలకు పాలాభిషేకంతో కృతజ్ఞతలు చెప్పారు. గుర్తింపు కార్డుల కోసం, 250 గజాల ప్లాట్ కోసం అసెంబ్లీలో మాట్లాడడం సంతోషకరమన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు చౌరస్తాలో రాజాపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల అధ్యక్షుడు మారోజు కుమారస్వామి ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రంగ నరేష్, చింతల దాసు, వేముల గోపి తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘకాలం పోలీసు శాఖలో సేవలు

**.సూర్యాపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐ గా పని చేస్తున్న రాములు ద్యోగవిరమణ పొందినారు. ఈ సందర్భంగా ఉద్యోగవిరణ పొందిన ఏఎస్ఐ ని వారి కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి కె.నరసింహ గ ఘనంగా సన్మానించారు, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయం అని వారి సేవలను అభినందించారు, క్లిష్టమైన పోలీసు ఉద్యోగ విధుల నిర్వహణలో గృహిణిగా భర్తకు సహాయ సహకారాలు అందించడంలో భార్య సేవలు విలువైనవి అన్నారు. ఇంటిని, పిల్లలను ప్రయోజకులను చేయడంలో బార్య పాత్ర కీలమైనది అన్నారు. కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరి ఈ స్థాయికి చేరడం, జీవిత ప్రయాణంలో సంపూర్ణ సంతోషకరమైన ఉన్నత కుటుంబాన్ని ఏర్పాటు చేసుకున్నారు అని కొనియాడారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని




తెలిపినారు. రిటైర్మెంట్ అనేది వయస్సు కే కానీ మనసుకు కాదు నచ్చిన పనిలో కృషిచేయాలనిఅన్నారు. అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, అధికారులకు, క్రిందిస్తాయి సిబ్బందితో కలుపుకుని పోయేవారు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఏఅర్ ఆధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏ ఓ మంజు భార్గవి, డిఎస్పీ నరసింహ చారి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు యస్ ఐ రామచందర్, వెల్ఫేర్ ఎస్ఐ సాయిరాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయాలి

**తుంగతుర్తి . డిసెంబర్ 31.ప్రభాతవార్త:**

ాఐదు సంవత్సరాల లోపు పిల్లలకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. కోటి రత్నం అన్నారు. బుధవారం రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, వెంపటి, రావులపెల్లి గ్రామాలను సందర్శించి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడుతూ వైద్య సిబ్బందితో మాట్లాడి టీకాల నిర్వహణపై తగిన సూచనలు, సలహాలు



అందించారు. వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడంలో నిరక్ష ్యం చేస్తే చర్యలు తప్పవని అన్నారు. అనంతరం వెంపటిలో రికార్డులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా. విజయ్ కుమార్, హెచ్ ఈ ఓ సిబ్బంది లతీఫ్, నవకాంత్, నరేష్, ఫార్మసిస్ట్ శోభారాణి, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న, యాదగిరి రూప, కమల తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడిగా సర్పంచ్



**తుంగతుర్తి . డిసెంబర్ ప్రభాతవార్త:**

కొంతకాలంగా తుంగతుర్తి లోని డ్రైనేజీ కాలువలలోని మట్టిని తొలగించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడడానికి గమనించి నూతన సర్పంచ్ మల్లె పాక సాయిబాబా తన పాలకవర్గం సభ్యులతో పాటు పాశుద్ధ్య కార్మికులతో కలిసి బుధవారం కాలువలను శుభ్రం చేశాడు. ఈ సందర్భంగ మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష ్యంగా భావిస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే డ్రైనేజీ కాలులను వారానికి ఒక వార్డు లో ఉన్న కాలువలను శుభ్రం చేయించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎనగందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## టీ ఎస్ యూటీఎఫ్ 2026 క్యాలండర్ ఆవిష్కరణ

**మోతె.. డిసెంబర్ 31 ప్రభాత వార్త..**



మండలం లోని ఉర్లుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీ ఎస్ యూటీఎఫ్ 2026 సంవత్సర క్యాలెండర్ ను బుధవారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జి. వెంకటయ్య, జిల్లా కార్యదర్శి డి. లాలు పాల్గొని మాట్లాడుతూప్రభుత్వ విద్యాభివృద్ధి, అంతరాలు లేని విద్యే లక్ష ్యంగా టీ ఎస్ యూటీఎఫ్ పనిచేస్తోందని వారు తెలిపారు. నూతన విద్యా విధానంలో లోపాలు ఉన్నాయని, పేద బడుగు వర్గాలకు నష్టం కలిగిస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు, పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డి. నరేందర్, మండల కన్వీనర్ డి. శ్రీనివాస్, డి. యాదయ్య , ఆంజనేయులు, జి. గోపి, జి. శ్రీనివాస్ పాల్గొన్నారు

## రోడ్డు భద్రతపై అధికారుల సమీక్ష

**మోతె డిసెంబర్ 31 ప్రభాత వార్త..**



.మండలంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని మోతె తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసిల్దార్, ఎస్సై, ఎంపీడీఓ, ఆర్అండ్‌బీ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు కలిసి రోడ్డు భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలు, వేగ నియంత్రణ చర్యలు, అవసరమైన చోట సైన్ బోర్డుల ఏర్పాటు, వీధి దీపాల మెరుగుదలపై దృష్టి పెట్టాలని అధికారులు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలంటూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. రోడ్డు భద్రత విషయంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

## అమర్‌నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:..**

సూర్యాపేట జిల్లా గానుగుబండ గ్రామానికి చెందిన పొలేపాక మమత వయసు 35గత మూడు నాలుగు నెలలుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని అమర్‌నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆశ్రయించారు. అక్కడి వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించి స్కానింగ్ చేయగా, గర్భసంచి పక్కన భారీ కంతి ట్యూమర్ ఉన్నట్లు గుర్తించారు. ఈ సమస్యను



నిరక్ష ్యం చేయకుండా వెంటనే శస్త్రచికిత్స చేయడం అత్యవసరమని వైద్యులు సూచించారు. డాక్టర్ అనుష డాక్టర్ రాగిణి నేతృత్వంలోని వైద్య బృందం కుటుంబ సభ్యుల సమ్మతితో రెండు రోజుల తర్వాత శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఆపరేషన్ సమయంలో సుమారు ఐదు కిలోల బరువున్న కంతిని సురక్షి తంగా తొలగించినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం మమత ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలో పూర్తిగా కోలుకుంటుందని వైద్య బృందం వెల్లడించింది. ఈ సందర్భంగా విజయవంతమైన శస్త్రచికిత్స నిర్వహించిన వైద్య బృందానికి, అమర్‌నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజ్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ రేఖ జీవన్ గౌడ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు మరియు సిబ్బందికి రోగి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు...

# సూర్యాపేట



వార్త

## పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత

**.చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ**

**.సూర్యాపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**



జిల్లా నాగారం పోలీస్ స్టేషన్ నందు పని చేస్తూ కానిస్టేబుల్ కమలాకర్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల అకాలంగా మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా కమలాకర్ కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ ఐపీఎస్ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. కమలాకర్ కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపినారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు, పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ లు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డిఎస్పీ లు ప్రసన్నకుమార్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ చారి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ఐ రామచందర్ గౌడ్, వెల్ఫేర్ సాయిరాం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి

**నూతనకల్.. డిసెంబర్ 31 ప్రభాతవార్త.**



. జనవరి 3 న జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జనం బాట కార్యక్రమంలో బాగంగా నూతనకల్ కు వస్తున్నారని జాగృతి జిల్లా అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జనం బాట పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో మరో ఉద్యమం రూపు దిద్దు కుంటుంది అని సామాజిక తెలంగాణ ధ్యేయంగా కవితక్క ముందుకు సాగుతున్నారని అన్నారు. జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ కారులు సామ అంజి రెడ్డి, నకిరేకంటి చిరంజీవి, గడ్డం, యాదగిరి, యాకయ్య, రేణుక, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సుశీల మృతి బిజెపి పార్టీకి తీరని లోటు

**నూతనకల్... డిసెంబర్ 31 ప్రభాతవార్త..**

. బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు సైరెడ్డి వీరారెడ్డి మాతృమూర్తి సై రెడ్డి సుశీల మృతి పార్టీకి తీరని లోటని బిజెపి పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్ అన్నారు బుధవారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో ఆమె మృతి దేహం పై



పూలమాలవేసి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో బిజెపి పార్టీ నాయకులు మద్ది సంజీవరెడ్డి మారగాని ముత్తయ్య బూడిద మురళి వెంకటమలు గ్రామస్తులు తదితరులు నివాళులర్పించారు

# శబరీ యాత్రకు అయ్యప్ప స్వాములు

**చౌటుప్పల్, డిసెంబర్ 31 (ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురు స్వాములు, అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు. దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి ఆధ్వర్యంలో దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేసి మండల రోజులు దీక్షలు చేసి కలియుగ ప్రత్యక్ష దైవం కేరళలో వెలిసిన హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి కొండకు బయలుదేరి వెళ్ళినారు. ఈ సందర్భంగా భాస్కర్ గుప్తా గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప మాల వేసుకోవడం అందరికీ సాధ్యం కాదు, అయ్యప్ప మాల వేసిన ప్రతి భక్తుడు తమకు ఉన్న ఈర్ష ద్వేషాలను విడనాడి ప్రతి మనిషిని తారతమ్య భేదాలు లేకుండా చూసినప్పుడే అయ్యప్ప మాల యొక్క కఠిన దీక్షకు సార్థకంవస్తుంది. అయ్యప్ప మాల ధరించిన భక్తులను ప్రజలు ఆదర్శంగా తీసుకునే విధంగా మనకు ఉన్న చెడు అలవాట్లను విధానాడి మంచి ప్రవర్తనతో మెలిగినప్పుడే మనలను ప్రజలు ఆదర్శంగా తీసుకుంటారని అన్నారు. ఈ ఇరుముడి కార్యక్రమంలో దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి



గురుస్వామి, ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్, దేవాలయ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, గౌరవ సలహాదారులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురుస్వామిలు, దేవాలయ కార్యదర్శి పెద్దగోని రమేష్ గౌడ్, సుక్క సుదర్శన్ తదితరులు శబరి యాత్ర బృందంలో ఉండగా ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మల్కాపురం సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, ముత్యాల ప్రభాకర్ రెడ్డి, తాడూరి పరమేష్, గోశిక నరసింహ, కుంటల శశికాంత్, పాశం కృష్ణ, ఉప్కాగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముస్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి



**చౌటుప్పల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

రానున్న ముస్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజారిటీ స్థానాలలో విజయం సాధించి మున్సిపాలిటీ లను కైవసం చేసుకోవాలని మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు. బీజేపీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని హోటల్ 9 లో బుధవారం త్వరలో జరగబోవు చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో బిజెపి అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో అమలు కానీ హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ను బొంద పెట్టాలని ప్రజలను కోరారు. మున్సిపల్ అధ్యక్షురాలు కల్పన ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పాలన మీద మనం ప్ఎన్నో పోరాటాలు చేసి స్థానిక ఎమ్మార్వో కు, ఆర్డిఒకు, మున్సిపల్ కమిషనర్ కు అక్రమ కట్టడాల మీద, మురికి కాలువల మీద వినతి పత్రాలు ఇచ్చామన్నారు. జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ, ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కండువాలు మార్చి ప్రజలను మోసం చేశారని, బిజెపి కౌన్సిలర్లను గెలిపించుకొని చౌటుప్పల్ గడ్డమీద బిజెపి జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూడల భిక్షంగౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఆలె చిరంజీవి, మందోల్లగూడెం సర్పంచ్ తంగెళ్ళ వెంకటేశం, రెడ్డి భావి సర్పంచ్ నందగిరి వెంకటేశం గౌడ్, కాట్రేవ్ సర్పంచ్ బోయ మహేంద్ర మణి, గుజ్జుల సురేందర్ రెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్ ఉబ్బు భిక్షపతి ఉడుగు యాదయ్య గౌడ్ బత్తుల జంగయ్య గౌడ్, కడారి ఐలయ్య యాదవ్, చికురి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా నూతన సర్పంచులను మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అభినందిస్తూ పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

# సంస్థాన్ లో పారిశుద్ధ్య వారోత్సవాలు



**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్, 3(ప్రభాతవార్త**

మేయర్ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిరంతరం పాటుపడడం జరుగుతుందని సర్పంచ్ ఉప్పర విజయలక్ష్మి లింగస్వామి అన్నారు. గ్రామపంచాయతీలో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా బుధవారం గ్రామపంచాయతీ పాలకవర్గం తో పాటు పారిశుద్ధ కార్మికులతో కలిసి పరిసరాలను పరిశుభ్రత, మురుగు కాలువలను శుభ్రం చేసి, రోడ్డు విధుల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టి బ్లీచింగ్ పౌడర్ ఫాగింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అనుగుణంగా పాలన సాగిస్తూ ప్రాధాన్యత క్రమంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి , పంచాయతీ కార్యదర్శి మెరుగు సత్యం వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేశం, యాదగిరి, గట్ల వనజ, పట్నం బాలకృష్ణ, పలుగూరు శివ, చింతల శైలజ, సింగపంగా ప్రశాంతి, నీళ్ల అనిత, చిలువేరు రమాదేవి, మెగావాతు రఘు, సింగం భిక్షపతి పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంపై రైతు చైతన్య యాత్ర

**మోతె, డిసెంబర్ 31 (ప్రభాత వార్త.**



.ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు నడిగూడెం కు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ మెలుగూరి గోపయ్య బుధవారం మోతె మండలంలో రైతు చైతన్య యాత్ర నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు సిరికొండ, బుర్కచర్ల, రావిపహాడ్, కూడలి, రావికుంట తండా, ఉర్లుగొండ, కరక్కాయలగూడెం, విభలాపురం, హుస్సేనాబాద్ గ్రామాల్లో ఈ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలానుగుణంగా వ్యవసాయంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. రసాయన ఎరువులు, పురుగు మందుల అధిక వినియోగంతో నేల సారం తగ్గిపోతోందని, ప్రజలు కూడా వివిధ రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మనతో పాటు రాబోయే తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు కనీసం అర ఎకరంలోనైనా ప్రకృతి వ్యవసాయాన్ని ఈ రబీ సీజన్ నుంచే ప్రారంభించాలని సూచించారు. నేల సారాన్ని పెంపొందించే సహజ సిద్ధ పద్ధతులు, చీడపీడల నివారణకు ఉపయోగపడే ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఝాన్సీకి రామన్నగూడెం సర్పంచ్ ఘన సన్మానం

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 31 (ప్రభాత వార్త)**

నూతనంగా ఎంపికై తొలి పోస్టింగ్గా జాజిరెడ్డిగూడెం మండలానికి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన పల్లపు ఝాన్సీ ని రామన్నగూడెం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న ఆధ్వర్యంలో వార్డు సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవిందర్, వార్డు సభ్యులు తవిటి సైదులు, శారద నాగరాజు, ముధావత్ తనేష్, స్రవంతి, మర్రి లతీఫ్, గంట రవి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.



## చౌటుప్పల్ వార్త



# తలారి నాయుడుని పరామర్శించిన జటావత్ రవి నాయక్

**పెద్దవూర డిసెంబర్ 31 ప్రభాత వార్త**

మండల పరిధిలోని పులిచెర్ల గ్రామంలో తలారి నాయుడు అనారోగ్యం.. బారిన పడ్డారని తెలుసుకొని పెద్దవూర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,చింతపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జటావత్ రవి నాయక్ పరామర్శించారు.. పరామర్శించిన వారిలో ఎస్టి సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్, , పీ ఏ సీ ఎస్ మాజీ డైరెక్టర్ కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బుడగపాక లక్ష్మణ్, బుడుగపాక సత్యనారాయణ, మెడికల్ వెంకటయ్య, జిల్లా కొండలు , ఎల్లయ్య గౌడ్ , మెడికల్ చందు తదితరులు పాల్గొన్నారు

# యాప్ లతో గందరగోళం.



**త్రిపురారం, డిసెంబర్ 31. ప్రభాతవార్త:.**

యూరియా కొరకు గత వానకాలం సీజన్ లో రైతులు పడిన అగచాట్లు మరోక ముందే ప్రస్తుత వేసంగి సీజన్లో రైతులుకి అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం స్థానిక గ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రంలో యూరియా స్టాకుని పరిశీలించి నిర్వాహకులతో యూరియా లభ్యతపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరకు దిక్కుమాలిని యాప్ ను ప్రవేశపెట్టి రైతులను గందరగోళానికి గురిచేస్తుందని సాంకేతికంగా దీనిపై అవగాహన లేని రైతులు నాట్లు వేసి 20 రోజులు అయినప్పటికీ యూరియా దొరకక ఎరువుల షాపుల ముందు పడిగాపులు కాస్తున్నరన్నారు. వ్యవసాయ శాఖ నిర్దేశించిన యూరియా యాప్ లో వారం రోజుల క్రితం బుక్ చేసుకున్నప్పటికీ షాపుల వద్దకు వెళ్తే రైతులకు షాపు యజమానులు యూరియా లేదని మీరు బుక్ చేసుకున్నప్పటికీ మా వద్ద యాప్ లో సమాచారం కనబడటం లేదని చెప్పటంతో రైతులు నిరాశకు గురవుతున్నారన్నారు. కౌలు రైతులకు ఏడాదికి 12,000 ఇస్తామన్న ప్రభుత్వం కనీస వారికి అవసరమైన యూరియా ను అందించడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వానికి నిజంగా రైతులపై చిత్తశుద్ధి ఉంటే క్లస్టర్ల వారీగా సంబంధిత ఏ ఈ ఓ లతో రైతులకు అవసరమైన యూరియాను అందించాలన్నారు. పార్టీ గుర్తు లేకుండా పార్టీ రైతంగా నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో 50 శాతం పైగా బారాస బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి ప్రజా, రైతు వ్యతిరేక చర్యలు చేపడితే రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారన్నారు. స్థానిక అధికారులు, నాయకులు ఇప్పటికైనా స్పందించి రైతుల అవసరాలకు సరిపడా యూరియాను సకాలంలో అందించకుంటే బారాస పక్షాన రైతుల సంక్షేమానికై పోరాడుతామన్నారు. ఆయన వెంట పెద్దదేవులపల్లి సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు భైరం కృష్ణ, శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దస్తగిరి, నగిరి వెంకన్న తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

మండల కేంద్రంలో ఇటీవల మరణించిన, అనారోగ్యం పాలైన బాధ్యత కుటుంబాలను బుధవారం నాగార్జున సాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ పరామర్శించారు. ఇటీవల మరణించిన మండల కేంద్రం అని చెందిన పడిశెల వెంకయ్య, సౌభాగ్య కుటుంబ సభ్యులతో లతో పాటు అనారోగ్యం పాలైన ప్రభుత్వ ఉపాధ్యాయులు పులిజాల విష్ణు కుమార్, సీఈఓ. దూళిపాల గోవర్ధన్, దాసరి వేణులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జంగిలి శ్రీను సుధాకర్ రెడ్డి యాదయ్య తదితరులున్నారు.

# అక్షరం నుంచి అంతర్జాలం దాకా

## నాటి నుంచి నేటి వరకు శుభాకాంక్షలు

## తెలపడంలో ఎన్నెన్నో మార్పులు!

**చిట్యాల రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** ఏరా.. కొత్త సంవత్సరం శుభాకాంక్షలతో అన్నయ్యకు ఉత్తరం రాయమన్నాను.. రాశావా? అన్నది నాన్న ప్రశ్న. ఇంకా ఉత్తరాలేంటి నాన్న.. ఎప్పటికీ అందాలి? వాట్సాప్‌లో మెసేజ్ పెట్టా.. వెంటనే రిప్లై వచ్చింది. ఇది కుమారుడి సమాధానం. ఈ చిన్న సంభాషణే కాలాను గుణంగా మారిన తరాల ఆలోచనలను అద్దం పడు తుంది. కాలం మారింది.. తరాలు మారాయి..ఆ మార్పుతో పాటు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపే విధానమూ పూర్తిగా రూపాంతరం చెందింది. నాటి అక్షరాల నుంచి నేటి అంతర్జాలం దాకా ఈ శుభాకాంక్షల ప్రయాణాన్ని తిప్పి చూస్తే ఎన్నో మధుర జ్ఞాపకాలు, కొత్త పోకడలు కనిపిస్తాయి. మార్పులు కనిపించినా, మనసులోని మమకారం మాత్రం మారకపోవడం విశేషం.

### అక్షరాలలో..

తాతల నాటి కాలంలో నూతన సంవత్సరం శుభాకాంక్షలకు ఉత్తరాలే ప్రధాన ఆధారం. డిసెంబర్ చివరి రోజుల్లోనే ఉత్తరాలు రాసి, క్షేమసమాచారాలు అడిగి, రానున్న ఏడాదిలో మరింత ఆనందంగా జీవించాలన్న ఆకాంక్షతో పంపించేవారు. ఆ ఉత్తరం అందిన క్షణం కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది. పెద్దల మాటల్లో చెప్పాలంటే.. ఉత్తరం చదువుతుంటే ఆత్మీయులు ఎదురుగా కూర్చొని మాట్లాడినట్టే అనిపించేది. అప్పటి సంతోషం, సంతృప్తి అలా మనసుకు హత్తుకునేవి. ఆ తర్వాత కాలంలో కొంతమంది పెద్ద కుటుంబాల్లో టెలిగ్రామ్‌లూ ప్రాముఖ్యంలోకి వచ్చాయి. ఆ రోజులే వేరు.. తర్వాతి దశలో యువతను విశేషంగా ఆకట్టుకున్నవి గ్రీటింగ్ కార్డులు. తెలుగు, ఆంగ్ల భాషల్లో అందమైన పదాలు, పూలు, ప్రకృతి దృశ్యాలతో ముస్తాబైన కార్డులు నూతన సంవత్సర శుభాకాంక్షలకు చిరునామాగా నిలిచాయి. కొంతమంది యువత గ్రీటింగ్ కార్డుల్లో స్వహస్తాలతో కవితలు, పాటలు రాసి తమదైన ప్రత్యేకతను చాటేవారు. ప్రేమ గుర్తులు, సినిమా హీరోల చిత్రాలు, పూల బొమ్మలతో కూడిన కార్డులను ఇష్టమైన వారికి ఇచ్చి శుభాకాంక్షలు తెలిపేవారు. అప్పట్లో అందుకున్న ఆ కార్డులు ఇప్పటికీ ఎంతోమంది వద్ద జ్ఞాపకాలుగా భద్రంగా ఉన్నాయి.

### వీరి రూటే వేరు..

ఇక నేటి తరానికి వచ్చేసరికి శుభాకాంక్షల రూపమే మారిపోయింది. అంతర్జాలం రాకతో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా విస్తరించింది. మొబైల్ ఫోన్ చేతిలో ఉంటే చాలు.. శుభా కాంక్షలు క్షణాల్లోనే ప్రపంచం నలుమూలలకు చేరు తున్నాయి. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, వాయిస్ మెయిల్, వీడియో కాల్స్.. ఇలా ఎన్నో రూపాల్లో నూతన సంవత్సరం శుభాకాంక్షలు ముందుకు దూసుకుపోతున్నాయి. ఒక క్లిక్‌తో వందల మందికి ఒకేసారి సందేశం పంపే స్థాయికి టెక్నాలజీ ఎదిగింది. యువత కొత్త కొత్త ఆలోచనలతో, సృజనాత్మకంగా శుభాకాంక్షలను అందించడం విశేషం. ఈ మార్పులను పాత తరాలు కూడా ఆహ్వానిస్తూ ముందుకు సాగడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

## అక్షరాల నుంచి క్లిక్ వరకూ..

### మారని ఆత్మీయత

**కాటం వెంకటేశం, సర్పంచ్, పెద్దకాపర్తి**



ఆనాటి రోజుల్లో నూతన సంవత్సరం శుభాకాంక్షలు అంటే గ్రీటింగ్ కార్డులు రాయడమే. పోస్టు కార్డులపై స్వయంగా బొమ్మలు గీసి, మనసు నిండా భావాలు అక్షరాలుగా మలిచి పంపేవాళ్లం. ప్రేమ గుర్తులు, సినిమా హీరోల చిత్రాలు, పూల బొమ్మలతో అలంకరించిన కార్డులను మనకు ఇష్టమైన వారికి స్వయంగా ఇచ్చి శుభాకాంక్షలు తెలిపేవాళ్లం. పోస్టుమాన్ కోసం ఎదురుచూడడం, ఉత్తరం చేతికి రాగానే మళ్లీ మళ్లీ చదవడం ఓ మధుర అనుభూతి. నేటి రోజుల్లో మొబైల్ ఫోన్, అంతర్జాలం అందుబాటులోకి రావడంతో శుభాకాంక్షలు క్షణాల్లోనే చేరుతున్నాయి. వేగం పెరిగినా, ఆనాటి శుభాకాంక్షల్లో ఉన్న ఆత్మీయత మాత్రం ఇప్పటికీ మనసుల్లో నిలిచే ఉంది.

### ఆనాటి శుభాకాంక్షలే మధురం

**జనగాం రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్, తాళ్లవెల్లంల**



ఆనాటి రోజుల్లో నూతన సంవత్సరం శుభాకాంక్షలు అంటే గ్రీటింగ్ కార్డులు రాయడమే. కొందరైతే పోస్టు కార్డులపై స్వయంగా బొమ్మలు గీసి, మనసు నిండా భావాలు అక్షరాలుగా మలిచి పంపేవాళ్లం. పోస్టు ద్వారా అందే వరకు ఎదురుచూపు, చేతికి వచ్చిన వెంటనే చదివే ఉత్సాహం వేరేలా ఉండేది. నేటి శుభాకాంక్షలు వేగంగా చేరుతున్నా.. ఆనాటి కార్డుల్లో ఉన్న ఆత్మీయత మాత్రం ఎప్పటికీ మరిచిపోలేనిది.

### కాలంతో పాటు మనమూ మారాలి

**పానుగోత్ సైదానాయక్, మండల విద్యాధికారి, చిట్యాల**



కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు.. కాలంతో పాటు మనమూ మారాలి. ఒకప్పుడు గ్రీటింగ్ కార్డులు పంపితే పోస్టులో చేరడానికి రోజులు పట్టేవి. ఇప్పుడు మాత్రం క్షణాల్లో శుభాకాంక్షలు తెలుపుతున్నాం. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో ఒక క్లిక్‌తో వాట్సాప్ గ్రూప్‌లో వందల మందికి సందేశం పంపే అవకాశం ఏర్పడింది. స్టేటస్, వీడియో కాల్స్ ద్వారా ఒకేసారి ఎంతో మందితో ఆనందాన్ని పంచుకోవచ్చు.

## రేవూరుకు 51 పశువుల కొట్టాలు మంజూరు

మేళ్లచెరువు డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండలములోని రేవూరు గ్రామములో బుధవారం ఉపాధిహామీ నిధులతో పశువుల కొట్టాల నిర్మాణ పనులను ప్రారంభించారు. నిర్మాణపనులను సర్పంచ్ జువ్వెనబోయిన గురవయ్య ప్రారంభించారు. ఈ సందర్భముగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకములో రేవూరు గ్రామానికి 51 పశువుల కొట్టాలు మంజూరు అయ్యాయని రైతులు ఈ సదవకాశాన్ని సక్రమముగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ ఒరుగంటి దుర్గాభవాని, నేరేళ్ళ నర్సింహారావు, నార్ల వెంకట్రావు, వంగా నాగలక్ష్మి, బూతం నరేష్, సాధం విజయకుమార్, తొడిటి రామకోటమ్మ, యరకలపుడి కృష్ణ, పసుపులేటి కల్పన, యరకలపుడి వెంకటగిరి, బూతం సుజాత, దొక్కా కాశయ్య, వార్డుల సభ్యులు, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## మై హోమ్ ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరం

మఠంపల్లి. డిసెంబర్ 31 ప్రభాతవార్త.

స్థానిక మై హోమ్ సిమెంట్ పరిశ్రమ, సూర్యాపేట జిల్లా పశుసంవర్ధక



శాఖ వారి ఆధ్వర్యంలో మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ బేత ప్రతాపరెడ్డి పరిశ్రమ యూనిటీ హెడ్ ఎన్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ అధికారులు మాట్లాడుతూ రైతులకు ఉపయోగకరంగా ఉండేందుకు పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు మందులను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు పశువులకు గర్భకోశ సంబంధిత సమస్యలు పోషకార సమస్యలు వాటికి డాక్టర్లు చికిత్స నిర్వహించి వాటి నివారణకు మందులు అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పరిశ్రమ జీఎం శ్రీరామ్ సీనియర్ జీఎం శ్రీనివాసరావు హెచ్ఆర్ రాము ఉప సర్పంచ్ నరసింహారావు ఎక్స్ ఎంపీపీ వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

## మత్స్యకారుల మధ్య వివాదం

**అక్రమంగా చేపలు పడుతున్న మత్స్యకారులపై చర్యలు తీసుకోవాలి**

**మత్స్య శాఖ అధికారులకు ఫిర్యాదు**

**చింతలపాలెం (ప్రభాతవార్త) డిసెంబర్ 31:** మండలంలోని రెబల్లె గ్రామ పరిధిలోని కృష్ణా నదిలో చేపలు పడుతూ జీవనం కొనసాగిస్తున్న మత్స్య కారుల మధ్య వివాదం చోటు చేసుకుంది. స్థానిక మత్స్యకారులు లైసెన్సులను పొంది చేపలను పడుతూ జీవనం కొనసాగిస్తున్నమని, ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొంతమంది ఎలాంటి ఆధారాలు లైసెన్సులు లేకుండా మునిగిపోయిన పాత గ్రామాలలో ఉంటూ చేపల పట్టుతున్నారని సంబంధిత శాఖ అధికారులకు వినతి ద్వారా ఫిర్యాదు చేశారు. దీని వలన స్థానిక ప్రాంతానికి చెందిన వారమై ఉండి నష్టపోతున్నట్లు, జీవనోపాధి ఇబ్బందిగా మారినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత జిల్లా అధికారులు పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ సమన్వయంతో గ్రామాల్లో టాంటాం వేయించి చేపలను పట్టుటకు ఆధారాలు, లైసెన్సులు ఉన్నవారిని మాత్రమే చేపల వేట చేయుటకు అనుమతి జారీ చేయగలరని ఫిర్యాదులో కోరారు. ఎటువంటి ఆధారాలు లేకుండా లైసెన్స్ లేకుండా అక్రమంగా చేపలు పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నవరి 3న హుజూర్ నగర్‌కు మంద కృష్ణ మాదిగ రాక

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 31,ప్రభాత వార్త :**



జనవరి 3న హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవ స్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ రానున్నారని ఎం ఆర్ పి ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చల కూరి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ ఫ్, ఇతర అనుబంధ ముఖ్య నాయకులు ఇతర కార్యకర్తలతో సమావేశమై దళిత వర్గాల సమస్యలు, ప్రస్తు త రాజకీయాల గూర్చి చర్చించ డం జరుగుతుందని పెద్ద ఎత్తున ఎంఆర్పీఎస్ నాయకులు కార్యక ర్తలు కార్యక్రమానికి తరలి రావా లన్నారు

## నట్టల నివారణతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది

**సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్**



**చిట్యాల,నల్లగొండ: డిసెంబర్ 31, ప్రభాతవార్త :** నట్టల నివారణ మందుతో మూగ జీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి తాపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈమందు ద్వారా మరణాలు తగ్గి జీవాల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. జీవాల పెంపకందారులు తమ జీవాలకు ప్రభుత్వం వారు ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు గౌడ్, గొర్ల కాపరి సంఘం అధ్యక్షుడు మెట్టు నరసింహ, పశువైద్యుడు డాక్టర్ అభినవ్, గోపాలమిత్ర సత్యనారాయణ, వార్డు సభ్యులు వలిగొండ కవిత సత్యనారాయణ, పాకాల నరసింహ, రొండి నరసింహ, దేశపాక మధు మాజీ ఉపసర్పంచ్ ఆవుల రమేష్ నాయకులు మెట్టు అశోక్, వలిగొండ సోమయ్య, వర్కాల లింగయ్య, మెట్టు నాగశంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి, రెవెన్యూ సదస్సు దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

ఎన్నికల ఎస్ ఐ అర్ ను,భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పెండింగ్ లేకుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.బుధవారం ఆత్మకూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత తహసిల్దార్‌తో మాట్లాడుతూ, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రక్రియలో కుటుంబ సభ్యుల పేర్ల నమోదు పనులను వేగవంతం చేయాలని సూచించారు.అలాగే భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు, సలహాలు అధికారులకు అందజేశారు. భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో దాఖలైన అన్ని దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా డిస్పోజ్ చేయాలని తెలిపారు.భూభారతి అన్ని మాడ్యుల్స్‌లో దాఖలైన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు



మండల తహసిల్దార్ లాగిన్‌లో ఉన్నందున, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అన్ని దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రెవెన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పారదర్శకంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య, గిర్దవర్ మల్లికార్జున్ రావు, వెంకటేశ్వర్లు, జిపిఓ శ్రీనివాస్ చారి, రాజయ్య, సత్యనారాయణ, నర్సింహా, వీరాస్వామి, దాసరి వీరయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు రమేష్, రవి తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పులపాలు

**.అడ్డగూడూరు, డిసెంబర్ 31 ప్రభాత వార్త:**

ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందనిరాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తీవ్రంగా విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు, ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసితో ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు పట్టణ కేంద్రంలో రూ. 47 కోట్లతో నిర్మించనున్న ఐటీఐ(ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్), ఏటీసీ(అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్)కు సంబంధించిన భవనాలకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబ సభ్యులు నేడు ఆస్తుల కోసం పరస్పరం కొట్లాడుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మొత్తం 65 ఐటీఐ కళాశాలలు ఉన్నప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వాటికి సరైన నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేశారని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ఐటీఐ కళాశాలలను గాడిలో పెట్టి సమర్థంగా నడుపుతున్నామని తెలిపారు. విద్యార్థులు, యువతలో అడ్వాన్స్ టెక్నాలజీ నైపుణ్యాలు పెంపొందించి వారికి ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్ యమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో 46 ఐటీఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ప్రారంభించాలని నిర్ణయించారని, ఆ దిశగా పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఐటీఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో మొత్తం 540 మంది ట్రైనీల అవసరం ఉందని, వారి నియామకానికి సీఎం రేవంత్ రెడ్డి అనుమతి ఇచ్చారని వెల్లడించారు. ఈ కేంద్రాల్లో చదువుకునే విద్యార్థులకు సబ్సిడీతో పాటు ప్రతి నెల రూ.2,000 స్టైఫండ్ కూడా అందిస్తామని ప్రకటించారు.నకిరేకల్, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో కూడా ఐటీఐ సెంటర్లను మంజూరు చేసి త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. విద్య, వైద్య రంగాలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని, టీచర్లు లేని ప్రభుత్వ పాఠశాల ఉండకూడదనే లక్ష్ యంతో 50 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. ఇప్పటికే లక్ష ఉద్యోగాలు భర్తీ చేశామని, మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి త్వరలో నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పారు.ఐటీఐ అడ్వాన్స్ టెక్నాలజీ



సెంటర్ల ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ పేరుతో రూ.5.40 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు వెల్లడించారు. పరిశ్రమలు ఏర్పడితే రాష్ట్ర యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభిస్తాయన్నారు.ఎమ్మెల్యే సామేలు కోరిక మేరకు నియోజకవర్గ కేంద్రంలో మరో ఐటీఐ సెంటర్ మంజూరుకు సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి తప్పకుండా మంజూరు చేయిస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు.మొదటగా ఎమ్మెల్యే మందుల సామేలు ప్రసంగించారు. ఈప్రాంతంలో ఐటీఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుతో గ్రామీణ యువతకు గొప్ప అవకాశాలు లభిస్తాయని అన్నారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా స్థానిక యువత ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, పరిశ్రమలు జాయింట్ డైరెక్టర్ నగేష్, అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ఆర్డీవో కృష్ణారెడ్డి, సర్పంచ్ పూజారి వనజ సైదులు, మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ విద్యాసాగర్, సోమన్న, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, నాయకులు పాశం సత్యనారాయణ, ఈటికాల చిరంజీవి, బాలెంల సైదులు తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య వివిధ గ్రామాల సర్పంచ్లు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయం లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ, డిసెంబర్ 31 ప్రభాత వార్త**



పట్టణంలోని ఈదులగూడ కోదండ రామాలయంలో బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చక స్వాముల ఆశీర్వచనం అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులను పర్యవేక్షి ంచిన ఎమ్మెల్యే, మండపం చుట్టూ నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బండి యాదగిరి రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, రుణాల్ రెడ్డి, చల్ల వెంకన్న యాదవ్, నాయకులు పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోముగ్గుల పోటీలు

**బొమ్మలరామారం డిసెంబర్ 31 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ఒకటో వార్డు సభ్యులు బండి సంధ్య నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ బుధవారం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్. సహకార బ్యాంక్ చైర్మన్ గుదే బాల నరసింహయ్య ముగ్గుల పోటీలు ప్రారంభించారు అనంతరం వార్డు సభ్యులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచుకొని మొన్న జరిగిన సర్పంచ్ ఎలక్షన్లో వార్డ్ సభ్యులుగా గెల్పొందినందుకు వార్డులో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు మొదటి బహుమతిగా కొత్తగా రానున్న సంవత్సరం 2026 రూపాయల బహుమతి ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుబోయిన జంగయ్య. కాంగ్రెస్ యువ నాయకులు మైలారం ఈశ్వర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి భగవంతు రెడ్డి. గ్రామ కార్యదర్శి చింతపండు హనుమాన్. మూడు వార్డు సభ్యులు బేతాళ బాల నరసింహ. పందు రామకృష్ణ మరియు గ్రామ నాయకులు మహిళలు పాల్గొన్నారు..

## ఆర్థిక సహాయం అందజేత



**బీబీనగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

:మండలంలోని గూడూరు గ్రామంలో ఇటీవల ఆకస్మిక మరణం చెందిన రాగీరు పొడిశెట్టి కుటుంబాన్ని బుధవారం సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్ తన పాలకవర్గంతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ఏర్పాటుచేసిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ వార్డు సభ్యులు అంకర్ల శ్రీనివాస్, మింగి సంజయ్ కుమార్, దంతూరి రాణి శ్రీనివాస్, తొర్పు నూరి బాలరాజ్ గౌడ్, అశ్విని, బింగి లావణ్య రమేష్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే

**గుండాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

మండలంలోని రామారం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అట్ల విష్ణువర్ధన్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రామారం గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుని భార్య సునీత, కుమారులు పృధ్వి రెడ్డి, సుఖేష్, కుమార్తె స్ఫూర్తి లాలను ఓదార్చి, ఈ కఠిన సమయంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అట్ల విష్ణువర్ధన్ రెడ్డి మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు ద్యాప కృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, రామారం సర్పంచ్ మచ్చ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనేముంతలవిమల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రామిరెడ్డి, గుండాల గ్రామ సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య యాదవ్ ,వస్తా కొండూరు సర్పంచ్ లింగాల అనిల్, నాయకులు గంగాపురం నాగరాజు, కెమెడి రవికుమార్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## జీవాలలో రోగ నిరోధకతకు టీకాలు

**మాడుగులపల్లి, డిసెంబర్ 31ప్రభాత వార్త**



జీవాలలో, వ్యాధి నిరోధకతకు తెలంగాణ పశు సంవర్ధక శాఖ,కన్నెకల్ పశు వైద్యాశాలలో, బుధవారం నట్టల నివారణకు ఉచిత మందుల పంపిణి, ఉచిత టీకాలను వేయడం జరిగింది. ఈ యొక్క ఉచిత నట్టల నివారణ కార్యక్రమమునకు సర్పంచ్ నాగరాజు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జీవాలకు నట్టల మందులను వేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కన్నెకల్ పశు వైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, పాడి రైతులు రామలింగయ్య, సైదులు, శివసిబ్బంది,రవిచందర్, గోపాలమిత్ర ఉపేందర్ , మనీషా తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా ఆచార్య సురేష్‌లాల్



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగాధిపతి పాలకమండలి సభ్యులు ఆచార్య సురేష్ లాల్ తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని వేల్స్ యూనివర్సిటీలో ఈనెల27 నుండి 29 వరకు జరిగిన ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ 108వ వార్షికోత్సవ సమావేశంలో జాతీయస్థాయిలో జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఈ పదవి అలంకరించిన మొదటి వ్యక్తిగా ఆచార్య సురేష్‌లాల్ కావడం గర్వకారణమని అర్థశాస్త్ర విభాగ అధ్యాపకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య సురేష్ లాల్ మాట్లాడుతూ వందసంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఈ అసోసియేషన్ లో డాక్టర్ మన్మోహన్ సింగ్, ఆచార్యఅమర్త్య కుమార్‌సేన్, రంగరాజన్ వంటి ప్రముఖులు ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. వికసిక్ భారత్-2047 లక్ష్యాలను సాధించేందుకు ఆర్థిక వ్యవస్థలో పాలసీలను రూపొందించడానికి ఈ అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం అర్థశాస్త్ర విభాగపు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఆచార్య సురేష్‌లాల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆచార్య మోహన్ రెడ్డి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ రాజేష్, డాక్టర్ రమేష్, డాక్టర్ హరిశంకర్, బోధనేతర సిబ్బంది కొమరమ్మ, విజయ్, పాల్గొన్నారు.

## అంతర్ కళాశాల పోటీల్లో వాగ్దేవి డిగ్రీకళాశాల విన్నర్‌అప్



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో అంతర్ కళాశాల క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 11కళాశాలల జట్లు పాల్గొనగా, వాగ్దేవి డిగ్రీ కళాశాల జట్టు విజేతగా అప్‌గా నిలిచి ప్రశంసలు అందుకుంది. ఫైనల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం జట్టు రన్నర్స్‌గా నిలిచింది. పోటీల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, విజయాన్ని సాధించాలంటే నిరంతర సాధన, క్రమశిక్షణ అవసరమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, కేయూ క్రీడా విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ, ఫిజికల్ డైరెక్టర్ సోమన్న, ఉదయభాను పాల్గొని క్రీడలను సానుకూల దృక్పథంతో తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే క్రీడా విభాగం అధ్యాపకులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేద్దాం

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ విశ్వవిద్యాలయం శాఖ ఆధ్వర్యంలో కేయూ పరిపాలన భవనం ముందు ఏబీవీపీ రాష్ట్ర మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణకు పూర్వ రాష్ట్ర కార్యదర్శి, ప్రస్తుత స్టేట్‌వర్కింగ్ కమిటీ మెంబర్ అంబాల కిరణ్ హాజరై ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జనవరి 3,4,5 తేదీల్లో శంషాబాద్ లో జరిగేటువంటి ఎబివిపి రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ మహాసభలలో విద్యారంగ స్థితి, రాష్ట్ర స్థితి, యూనివర్సిటీల స్థితి, జాబ్ కాలెండర్ అనే అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. అనంతరం తీర్మానాలు ఆమోదం పరిచి, ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు.

## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేయాలి

### బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్



**మునగాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

కొత్త సర్పంచులు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. నూతనంగా ఎన్నికైన బి ఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచులకు వార్డు నెంబర్లకు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచు ఎన్నికలలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న కానీ పార్టీ క్యాడర్ నిలబెట్టేందుకు బి ఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు సైనికుల పనిచేసి సర్పంచుల వార్డు నెంబర్ల కోదాడ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేసేందుకు పార్టీ జెండా భుజాన వేసుకొని పోటీ చేసిన సర్పంచులు వార్డు నెంబర్లు గెలుపు కొరకై కృషి చేసి గెలిపించారన్నారు. బిఆర్ఎస్ పార్టీ పై ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. శ్రాయశక్తుల కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు మున్సిపల్. జడ్పిటిసి. ఎంపీటీసీ. ఎన్నికలలో సత్తా చూపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తొగర్ రమేష్, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, కందిబండ సత్యనారాయణ, సీతారాములు, ప్రదీప్, చంద్రశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే

**గుండాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



మండలంలోని రామారం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అట్ల విష్ణువర్ధన్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రామారం గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని భార్య సునీత, కుమారులు పృధ్వి రెడ్డి, సుఖేష్, కుమార్తె స్ఫూర్తి లాలను ఓదార్చి, ఈ కఠిన సమయంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అట్ల విష్ణువర్ధన్ రెడ్డి మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు ద్యాప కృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, రామారం సర్పంచ్ మచ్చ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనేముంతలవిమల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రామిరెడ్డి, గుండాల గ్రామ సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య యాదవ్ ,వస్తా కొండూరు సర్పంచ్ లింగాల అనిల్, నాయకులు గంగాపురం నాగరాజు, కెమెడి రవికుమార్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**బీబీనగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

:మండలంలోని గూడూరు గ్రామంలో ఇటీవల ఆకస్మిక మరణం చెందిన రాగిరు పొడిశెట్టి కుటుంబాన్ని బుధవారం సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్ తన పాలకవర్గంతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ఏర్పాటుచేసిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ వార్డు సభ్యులు అంకర్ల శ్రీనివాస్, మింగి సంజయ్ కుమార్, దంతూరి రాణి శ్రీనివాస్, తొర్పు నూరి బాలరాజ్ గౌడ్, అశ్విని, బింగి లావణ్య రమేష్ తదితరులు ఉన్నారు.

## నట్టల నివారణ మందులను గొర్ల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలి



**తుర్కపల్లి, డిసెంబర్ 31 ప్రభాత వార్త**

నటల నివారణ మందులను గొర్ల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు .బుధవారం తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలకు గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందులా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మందుల వల్ల గొర్రెల్లో అంతర్వరన్న జీవులు నశించి అధిక బరువు, వ్యాధి నిరోధక శక్తి, పునరుత్పత్తి సామర్థం పెరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిని సురేందర్, ఉపసర్పంచ్ యమునా నరేంద్ర, పశు సంవర్ధక శాఖ సిబ్బంది రాఘవేంద్ర,శంషాద్దీన్ ,పెండెం ప్రవీణ్, కావడి ప్రవీణ్, ధనావత్ కృష్ణ పాల్గొన్నారు

## జైతురాం తండా లో ఘనంగా పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవం



**తుర్కపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలంలోని జేతురం తండా గ్రామపంచాయతీ లో పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు సమాజంలో అందరూ సమానమే అని, కులం, మతం, వర్ణం పేరుతో వివక్ష చూపితే చట్టప్రకారం నేరమౌతుందని తుర్కపల్లి ఇంచార్జీ తహసిల్దార్ శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ లు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం జేతురామ్ తండా సర్పంచ్ భుక్యా సంతోష్ నాయక్ అధ్యక్షతన జరిగిన పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో సామాజిక అంశాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న, తహసిల్దార్ కార్యాలయం లో సంప్రదించాలని కోరారు. జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సర్పంచ్, వార్డు సభ్యులకు సహకారం అందించాలని కోరారు. గ్రామంలో బాణామతి, చేతబడి, లాంటి సామాజిక రుగ్మతలను నమ్మకూడద న్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు, బాలకార్మికులు లేకుండా చూడాలని కోరారు. భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికై అధికారులు సహకరించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు, గ్రామ అభివృద్ధికి పాటుపడతానని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎం పి ఓ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఉప సర్పంచ్ సక్కుబాయి, పంచాయతీ కార్యదర్శి సురేష్, కారోబార్, ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలు పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**తుర్కపల్లి ,డిసెంబర్ 31 ప్రభాతవార్త**



58వ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలు పోటీలకు తుర్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు ఈనెల 14వ తేదీన బొమ్మలరామారం మండలం మరియాల గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఖో ఖో పోటీలు టోర్నమెంట్ నిర్వహించారు ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ కు చెందిన లింకల మానస విద్యార్థి సాధించినట్లు తెలిపారు ఈనెల 30, 31, జనవరి 1 తేదీల్లో వికారాబాద్ జిల్లాలోని తాండూరులో జరుగు రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలు పాల్గొంటారని తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు

## రోగులకు పండ్ల పంపిణీ

చిట్యాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి ఆధ్వర్యంలో తెలంగాణ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు బుద్ధుడు జన్మల శ్రీను, ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బహుజన నాయకుడు మేడి వాసుదేవ్ కి ఘన సన్మానం.




నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 31

హైదరాబాదులోని ఉస్మానియా క్యాంపస్ లో బిఎస్పీ ఘన సన్మాన సభలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఎల్లారెడ్డిగూడెంలోని 12వ వార్డు మెంబర్గా జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన మేడి వాసుదేవ్ ని రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయసాధనలో బిఎస్పీ అధినేత అక్క మాయా వతి , తెలంగాణ నాయకత్వంలో తెలంగాణలో బహుజన రాజ్యాధి కారాన్ని సాధించేవరకు తమ పోరాటం ఆగదని అన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడెం బిఎస్పీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్ , మండల కోశాధికారి పాలే మహేష్ , సీనియర్ నాయకులు, మేడి అశోక్, గాదె వంశీధర్ ,నారపాక రాజు,సోషల్ మీడియా ఇంచార్జ్ సిరిపంగి భూపాల్, నాగిల్ల సురేష్ ,దండు ప్రశాంత్ తదితరులు వాసుదేవుని అభినందించారు. తన విజయానికి సహకరించిన 12వ వార్డు ఓటర్ల కు ధన్యవాదాలు తెలియజేశారు మేడి వాసుదేవ్ .

## వృద్ధాశ్రమంలో బియ్యం శాలువాలు పంపిణీ

ఘనంగా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 31 రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలును నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఆదరణ వృద్ధాశ్రమంలో గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో షాల్స్, బియ్యం పంపిణీ చేశారు. అందరితో కలిసి అమిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిట్యాల రైస్ మిల్లర్ అధ్యక్షులు తేరట్పుపల్లి హనుమంతు , వాస విద్యాసాగర్, బుద్ధా కృష్ణమూర్తి,గుత్తా యువసేన సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చిన్నకాపర్తి పంచాయతీ ప్రిసైడింగ్ అధికారుల సస్పెన్షన్ ఎత్తివేతపై టీఎస్‌యూటీఎఫ్ హర్షం


చిట్యాల రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటనకు సంబంధించి సస్పెండైన పది మంది ప్రిసైడింగ్ అధికారులపై విధించిన సస్పెన్షన్ ఉత్తర్వులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాలతో డీఈవో వెంకయ్య బుధవారం రద్దు చేయడం పట్ల టీఎస్‌యూటీఎఫ్ చిట్యాల మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది. అకారణంగా సస్పెండ్ అయిన పీవోలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ నాయకులు జిల్లా ఎన్నికల అధికారికి విన్నవించగా ఈ ఘటనపై నిర్వహించిన విచారణలో సంబంధిత సిబ్బంది ఇచ్చిన వివరణలను పరిశీలించిన జిల్లా అధికారులు, సస్పెన్షన్‌ను ఎత్తివేసి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ రద్దుకు సహకరించిన పూర్వ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసాచారి, జిల్లా ఉపాధ్యక్షులు బదుగు అరుణ, నర్రా శేఖర్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులకు టీఎస్ యూటీఎఫ్ చిట్యాల మండల శాఖ అధ్యక్షులు ఏశమల్ల నాగయ్య, ప్రధాన కార్యదర్శి గడగోజు సతీష్ బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు గురుకుల స్టడీ మెటీరియల్ అందజేత

చిట్యాల రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :



తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురుకుల ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్ ను బుధవారం గ్రామ సర్పంచ్ మేడి శ్రీలత శ్రీను చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దామనూరి పృథ్వీ, నాయకులు నర్రా వేణుగోపాల్ రెడ్డి , దామనూరి కృష్ణయ్య, అయితరాజు సత్యంబాబు, బూరుగు రవి, బెల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజ మణికానుప్రకాష్ 2014లో ములుగు పట్టణంలో గేటుకు తాళం పగలగొట్టి ఓ ఇంట్లో ప్రవేశించి బాధితులను కత్తితో బెదిరించి నాలుగు తులాల బంగారు నగలు, పదివేల రూపాయల నగదు దోచుకున్నాడు.మొత్తం విలువ లక్షయ పది వేల రూపాయలు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.2022లో నిందితుడిపై చార్జిషీటర్ దాఖలు చేయగా కోర్టులో కేసు విచారణ జరుగుతుంది ఈ కేసులో కోర్టుకు హాజరు కాకపోవడంతో నిందితుడిపై ఈ ఏడాది ఏప్రిల్ 28న కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ ను జారీ చేసింది.నిందితుడి చిరునామా సరిగా లేకపోవడంతో వారెంట్ నకలు ములుగు పట్టణంలో పలు బహిరంగ ప్రదేశాల్లో మంగళవారం అతికించారు.30 జనవరి 2026 లోగా ములుగు కోర్టులో హాజరు కావాలని సూచించారు.సమాచారం తెలిసినవారు ములుగు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగలరని ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

## కథా సాహిత్యానికి పుట్టినిల్లు నల్లగొండ

- డా. ఏనుగు నరసింహారెడ్డి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** కథా సాహిత్యానికి పుట్టినిలు నల్లగొండ అని, కథా ప్రక్రియపై ప్రత్యేకంగా విమర్శ వ్యాసాలు రావడం



అభినందనీయమని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన కవి, కథా రచయిత డా. సాగర్ల సత్తయ్య రచించిన కథాదర్పణం విమర్శన వ్యాస సంపుటిని మంగళవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఆయన పలువురు రచయితలు, కవులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ కథ మానవ జీవిత ప్రతిబింబం అని, తెలుగు కథా సాహిత్యంలో నిలిచిపోయే కథలను రాసిన సత్తయ్య ఇటీవల బర్కతి పేరిట కథ సంపుటి కూడా వెలువరించారన్నారు. కథకుడిగా మాత్రమే కాదు, సాహిత్య విమర్శన రంగంలో వివిధ ప్రక్రియల్లో సత్తయ్య చేసే సాహిత్య కృషి అభినందనీయమన్నారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ల ఆనంద్ మాట్లాడుతూ కథాదర్పణం సాహిత్య విద్యార్థులు, పరిశోధక విద్యార్థులకు ఉపయుక్తమైన గ్రంథం అని, విమర్శన రంగానికి గొప్ప చేర్పు అని కొనియాడారు. ఈసందర్భంగా జిల్లాకు చెందిన కవులు, రచయితలు డా. తండు కృష్ణ కౌండిన్య, కుకుడాల గోవర్ధన్, పగిడిపాటి నరసింహ, మాదగాని శంకరయ్య, శీలం భద్రయ్య, నిఖిల్ కుమార్, బండారు శంకర్, ముక్కామల జానకిరామ్ తో పాటు పలువురు సత్తయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## ఉరుమడ్లలో ఘనంగా గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

చిట్యాల రూరల్ డిసెంబర్ 31, ప్రభాతవార్త :



తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన స్వగ్రామమైన చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అమిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్దన్, వార్డు సభ్యులు గంగాపురం రాము, మేడబోయిన స్వాతిశ్రీను, మర్రి పులమ్మ శంకర్, జనపాల శ్రీను, ఎలిమినేటి హరిప్రసాద్, మందుగుల పార్వతమ్మ, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, రూపని యాదయ్య, గుత్తా రవీందర్ రెడ్డి, అనంతుల శంకర్, మర్రి రమేష్, రూపని చంద్రయ్య, మర్రి యాదయ్య, మందుగుల కుమార్ మర్రి సత్తయ్య, బోయ లక్ష్మయ్య, పోలగోని శ్రీశైలం, వసుకుల శంకర్, దుబ్బ యాదయ్య, జనపాల జానయ్య, సాగర్ల మల్లేష్, బెలిజ పరమేష్, సుంకరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,ఐపిఎస్.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపిఎస్ ప్రజలకు మీడియా మిత్రులకు జిల్లా పోలీస్ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.